



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 109 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 29 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-




# నింగికెగిసిన మన్మోహనుడు

- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి కన్నీటి వీడ్కోలు
- సిక్ సంప్రదాయంలో మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి అంత్యక్రియలు
- నిఖార్సయిన రాజనీతిజ్ఞుడు : జో బైడెన్

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రఖ్యాత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి అంత్యక్రియలు ముగిశాయి. దేశ రాజధానిలోని నిగమ్ బోధ్ ఘాట్ వద్ద అంత్యక్రియలను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అధికార లాంఛనాలంతో ఈ కార్యక్రమం కొనసాగింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్ను మూశారు. ఆయన వయస్సు 92 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వరుసగా రెండుసార్లు ప్రధానమంత్రిగా పని చేశారాయన. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక శాఖ

మిగతా 2













## 108, 104 సేవలకు సింగిల్ సర్వీస్

# ప్రొవైడర్

- 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు నిర్ణయం
- 108 అంబులెన్స్ సిబ్బంది, డ్రైవర్లకు అదనంగా ఇకపై రూ.4వేలు
- అందుబాటులోకి కొత్తగా 58 మహాప్రస్థానం వాహనాలు
- నాణ్యమైన వైద్యం కోసం ఇన్సూరెన్స్ పద్ధతిలో ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమం
- ప్రతి మండలంలో జన ఔషధి స్టోర్స్ ఏర్పాటు
- ప్రివెంటివ్ హెల్త్ కేర్ కు ప్రాధాన్యం ఇచ్చేలా వైద్య శాఖ ప్రణాళికలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వైద్య ఆరోగ్య శాఖను మళ్లీ గాడిన పెట్టి.... పేదలకు నాణ్యమైన వైద్యం అందు బాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పలు కీలక ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మిగతా 2

## వైసీపీ నాయకుడు దొంగ నిరసనలు ఆపి సొంత పార్టీని

# చక్కదిద్దుకోవాలి

- తప్పు చేస్తే బయటకు లాగికటకటాల్లోపెడతాం
- సీమ యువతకు ఉపాధి మార్గాలు చూపించేలా పని చేస్తాం
- గాలివీడు మండల ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలన
- మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కడప, విశ్వంవాయిస్ న్యూస్ :**

'రైతులంతా సంతోషంగా ఉంటే ధర్నాలు అంటూ కథలు చెబుతూ, ప్రజలంతా సౌఖ్యంగా ఉంటే నిరసనలు అంటూ డ్రామాలు చేయడం ఆపి.. వైసీపీ పార్టీ నాయకుడు ప్రజలు, అధికారులపై దౌర్జన్యాలు, బెదిరింపులు చేస్తున్న ఆ పార్టీ నాయకులను నిలువరించడం మీద దృష్టి

మిగతా 2



## మీరు రెడ్ బుక్

# రాసుకోండి

## కార్యకర్తలకు జగన్ పిలుపు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్:**

ఇటీవల తనను కలిసిన కార్యకర్తలు రెడ్ బుక్ వేధింపులను జగన్ దృష్టికి తీసుకువెళితే అందుకు ప్రతిస్పందనగా కార్యకర్తలు ఎవరికి వారు రెడ్ బుక్ ఓపెన్ చేయాలని జగన్ చెబుతున్నారని సమాచారం. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని నిత్యం విమర్శిస్తున్న ప్రతిపక్ష వైసీపీ ఇప్పుడు తమ కార్యకర్తలు కూడా రెడ్ బుక్ రాయమని సలహా ఇస్తోంది. కూటమి ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న అధికారుల పేర్లు కార్యకర్తలే గుర్తుంచుకునేలా రెడ్ బుక్ రాసుకుంటే పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయా అధికారులపై

మిగతా 2

## పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ఇప్పుడు ధర్నాలా ?



3

# ఇదో రకం మాయ ధాన్యం

## కొనుగోలులో మిల్లర్ల దందా



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

గత ప్రభుత్వంలో ధాన్యం రైతులకు సక్రమంగా డబ్బు చెల్లించే విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయి. సకాలంలో ధాన్యం డబ్బులు అందక రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమయ్యేది. ఏపీలో రేషన్ బియ్యం కొనుగోళ్లు, విదేశాలకు ఎగుమతి చేయడంలో పేరుమోసిన మిల్లర్లు.. ఇప్పుడు కొత్తరకం దందాకు తెరలేపినట్లు ప్రభుత్వం గుర్తించింది. గతంలో ఎన్నడూ లేనట్లు ధాన్యం విక్రయించిన 24 గంటల్లో రైతులకు డబ్బు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మిల్లర్లకు వరంగా మారిందని అంటున్నారు. రైతులకు ఠంచనుగా డబ్బు అందుతుండంతో.. కొంతమంది మిల్లర్లు తమ తెలివితేటలతో జేబులో పైసా తీయకుండా ప్రభుత్వ డబ్బుతో వ్యాపారం చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. ఏపీలో ధాన్యం కొనుగోలుపై చంద్రబాబు ప్రభుత్వం చాలా పకడ్బందీ చర్యలు తీసుకుంది. గత ప్రభుత్వంలో ధాన్యం

మిగతా 2

## 246 కోట్లతో రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధి



3

## డిజిటల్ అరెస్ట్

# అనేదే లేదు

## అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు

## ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట... డిజిటల్ అరెస్ట్. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు పలువురు వ్యక్తులను బెదిరించి కోట్లు కొల్లగొడుతున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనేదే లేదని, అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని అన్నారు. ఈ ఏడాది సైబర్ క్రైమ్ కు సంబంధించి

మిగతా 2

## కేటీఆర్‌కు

# ఈడీ నోటీసులు!

టటటంస



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

తెలంగాణ రాజకీయాల్లో ఫార్ములా ఈ-రేసు కేసు తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ఇటీవల ఏసీబీ కేసు నమోదు చేయగా.. అనంతరం ఈడీ కూడా ఈసీఐఆర్ నమోదు చేసిందనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా.. కేటీఆర్ కు ఈడీ నోటీసులు ఇచ్చింది. అవును... ఫార్ములా ఈ-రేసు కేసులో

మిగతా 2

## చంద్రబాబు

# ఒక్కరే వద్దన్నారు

## పేర్ని నాని సంచలన ప్రెస్ మీట్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఈ కేసులో తన సతీ మణి పేర్ని జయసుధను అరెస్టు చేస్తామంటే ముఖ్య మంత్రి చంద్రబాబు అంగీక రించలేన్న విషయాన్ని ఈ సందర్భంగా పేర్ని నాని బయటపెట్టారు. రేషన్ బియ్యం కేసులో తనను ఇరికించేలా ఓ మంత్రి ప్రయత్నిస్తు న్నారని, మేనేజర్‌ను అరెస్టు చేసి ఆయనతో బలవంతంగా నా పేరు, నా కుమారుడు కిట్టు పేరు చెప్పించాలని

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## మిట్టల్‌పై ఎందుకంత ప్రేమ?

నోటితో నవ్వి నొసటితో వెక్కిరించాడన్న సామెత విశాఖ ఉక్కు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరికి సరిగ్గా నప్పుతుంది. దశాబ్దాల పోరాటాల చరిత్ర కలిగిన వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటుపరం చేసేందుకు మోడీ ప్రభుత్వం పన్నిన కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు 1,400 రోజులకుపైబడి ఆందోళనలను హోరెత్తిస్తున్నారు. ఇప్పుడే బుధవారం ఢిల్లీలో ప్రధాని మోడీతో సమావేశమైన చంద్రబాబు, వైజాగ్ స్టీల్‌కు సమీపంలోనే అనకాపల్లి జిల్లాలో నెలకొల్పదలిచిన ఆర్సెల్లార్ మిట్టల్ ప్రైవేటు స్టీల్ సంస్థకు ముడి ఇనుప ఖనిజం కేటాయించాలని విన్నవించారు. ఆ వెంటనే కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామిని కలుసుకొని విశాఖ స్టీల్‌ను బలోపేతం చేయాలన్నారు. ఈ సంఘటన ప్రధాని వద్ద వైజాగ్ స్టీల్‌ను సిఎం కావాలనే విస్మరించారని అర్థం కావట్లేదా? విశాఖ ఉక్కును సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా అసలు ఇప్పటికి భూమి కూడా కేటాయించని మిట్టల్ సంస్థకు నిరంతరాయంగా ఇనుప ఖనిజం అందుబాటు, ప్లాంట్ ఏర్పాటుకు అన్ని రకాల అనుమతులు కేంద్రం నుంచి కావాలంటున్న రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వానికి మిట్టల్‌పై ఎందుకంత మమకారం? వైజాగ్ స్టీల్‌పై ఎందుకు శీతకన్ను? ప్రైవేటీకరణను నిరసిస్తూ దాదాపు నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న విశాఖ ఉక్కు కార్మికుల ఉద్యమం టిడిపి కూటమి సర్కారుకు తెలియనిది కాదు. ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, వైజాగ్ స్టీల్‌ను రక్షిస్తామని ఎన్నికల్లో టిడిపి, మిత్ర పార్టీ జనసేన హామీ ఇవ్వగా, కూటమిలోని బిజెపి నోరు కట్టేసుకుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఆర్నెల్లుకాగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను కేంద్రంలోని మోడీ సర్కారు వదిలిపెట్టలేదు సరికదా ఫ్యాక్టరీని దెబ్బతీసేందుకు పలు దుశ్చర్యలకు తెరతీసింది. ఉత్పత్తిని తగ్గించేందుకు ఉద్యోగులను ఇంటికి పంపేందుకు నిరంతరాయంగా కుట్రలు చేస్తూనే ఉంది. పలు విభాగాలను మూసేయడమో, ఖాయిలా పెట్టడమో, ప్రైవేటీకరించడమో చేస్తోంది. మోడీ ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం అనుసరిస్తున్న ఈ కుయుక్తులను కార్మికులు ఎదిరించి పోరాడుతున్నారు. కొన్నింటిని తాత్కాలికంగానైనా అడ్డుకోగలిగారు. సుమారు 26 వేల మంది పని చేస్తుండగా, వేలాది మందికి మూడు నెలల నుంచి వేతనాల్లేవు. వారి జీతభత్యాలనే పెట్టుబడిగా పెట్టి ప్లాంట్‌ను నడిపిస్తున్న దుర్మార్గం ప్రతిష్టాత్మక వైజాగ్ స్టీల్‌లో రాజ్యమేలడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గుచేటు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రైవేటు పెట్టుబడుల వెంపర్లాటలో ఆర్సెల్లార్ మిట్టల్ పాట పాడుతోంది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బోర్డు, కేబినెట్ సమావేశాల్లో మిట్టల్‌కు అధిక ప్రాధాన్యమిస్తోంది. భూముల బదలాయింపు, జిఎస్‌టి మినహాయింపు, విద్యుత్ రాయితీ, ఫీజుల మినహాయింపు, పెట్టుబడిసాయం, మంచినీరు, రోడ్లు, రైల్వే లైన్ల కల్పనకు సిద్ధమైంది. మరో వైపు ఆంధ్రుల హక్కు అయిన ప్రభుత్వరంగంలోని వైజాగ్ స్టీల్‌కు మాత్రం ఎలాంటి పన్నులు, విద్యుత్ రాయితీలు ఇవ్వట్లేదు. కనీసం మంచినీటి బిల్లుల వాయిదాకు సైతం ఇష్టపడట్లేదు. దీన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎవరి పక్షమో తెలుస్తుంది. ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన హామీల్లో విశాఖ స్టీల్‌కు ఇనుప గనుల కేటాయింపు, సెయిల్‌లో విలీనం, రూ.18 వేల కోట్ల ప్యాకేజి ముఖ్యమైనవి. అధికారంలోకి వచ్చి ఆరు మాసాలైనా ఆ హామీల ఊసు లేదు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో చేరిన టిడిపి, కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్‌ను దెబ్బతీస్తున్నా మౌనం దాల్చడం రాజకీయ అవకాశవాదం అనిపించుకుంటుంది. వైజాగ్ స్టీల్ పరిరక్షణ బాధ్యత టిడిపి-జనసేనలది. కేవలం 243 మంది పని చేసే పొరుగునున్న కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య ఉక్కు ఫ్యాక్టరీకి మోడీ ప్రభుత్వం రూ.15 వేల కోట్ల ప్యాకేజి ఇచ్చింది. మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి చేసి ప్రైవేటీకరణ సహా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నిర్వీర్యం చేసే అన్ని చర్యలనూ టిడిపి కూటమి సర్కారు అడ్డుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడటమంటే ఇదే.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## నింగికెగిసిన మన్మోహనుడు

కార్యదర్శిగా, ఆ శాఖ మంత్రిగా పని చేశారాయన. ఆర్థిక వ్యవస్థకు జీవం పోశారు. ఈ ఉదయం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అంతిమయాత్ర ఆరంభమైంది. మిలటరీ వాహనంపై నిగమ్ బోధ్ ఘాట్‌కు పార్థివదేహాన్ని అధికార, సైనిక లాంఛనాలతో తీసుకొచ్చారు. ఆ సమయంలో రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున జనం నిల్చున్నారు. పూలు చల్లుతూ కన్నీటి వీడ్కోలు పలికారు. నిగమ్ బోధ్ ఘాట్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిషి, కేంద్ర మంత్రులు నివాళి అర్పించారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా.. తదితరులు ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించారు. చివరిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బాధాతప్త హృదయంతో నివాళి అర్పించారు. సెల్యూట్ చేశారు. ఆ సమయంలో అందరూ లేచి నిల్చుని మౌనం పాటించారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగ మంత్రి మనీష్ గోబిన్.. ఆయనకు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సహా పలువురు మంత్రులు, అధికారులు, వివిధ దేశాల ప్రతినిధులు అంత్యక్రియలకు హాజరైన వారిలో ఉన్నారు. ద్రౌపది ముర్ము నివాళి అర్పించిన అనంతరం మన్మోహన్ సింగ్ పార్థివ దేహాన్ని చితిపై తీసుకొచ్చారు. సిక్కుల సంప్రదాయంలో అంత్యక్రియలను చేపట్టారు. ఆ సమయంలో సిక్ పెద్దలు సంప్రదాయబద్ధమైన కృపాణలను ధరించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం ఆర్మీ జవాన్లు మన్మోహన్ సింగ్ గౌరవార్థం గాలిలోకి కాల్పులు జరిపారు. తరువాత ఆయన పార్థివదేహాన్ని ఉంచిన చితికి నిప్పంటించారు. ఆ సమయంలో నిగమ్ బోధ్ ఘాట్ వద్ద గంభీర వాతావరణం నెలకొంది. ప్రధాని మోదీ సహా అక్కడున్న వాళ్లందరూ విషాదఛాయలతో కనిపించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరు పెట్టారు. చితి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

**మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి కన్నీటి వీడ్కోలు :** ప్రఖ్యాత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి అంత్యక్రియలు ఆరంభం అయ్యాయి. దేశ రాజధానిలోని నిగమ్ బోధ్ ఘాట్ వద్ద అంత్యక్రియలను నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఈ కార్యక్రమం కొనసాగనుంది. డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయస్సు 92 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వరుసగా రెండుసార్లు ప్రధానమంత్రిగా పని చేశారాయన. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా, ఆ శాఖ మంత్రిగా పని చేశారాయన. ఆర్థిక వ్యవస్థకు జీవం పోశారు. ఈ ఉదయం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అంతిమయాత్ర ఆరంభమైంది. మిలటరీ వాహనంపై నిగమ్ బోధ్ ఘాట్‌కు పార్థివదేహాన్ని అధికార, సైనిక లాంఛనాలతో తీసుకొచ్చారు. అక్కడ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే నివాళి అర్పించారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగ మంత్రి మనీష్ గోబిన్.. ఆయనకు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సహా పలువురు మంత్రులు, అధికారులు, వివిధ దేశాల ప్రతినిధులు అంత్యక్రియలకు హాజరైన వారిలో ఉన్నారు.

**మన్మోహన్ సింగ్ గురించి గొప్పగా చెప్పిన జో బైడెన్ :** ప్రఖ్యాత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల అగ్రరాజ్యం అమెరికా సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఘన నివాళి అర్పించింది. ఆయన హయాంలో చోటు చేసుకున్న సంస్కరణలను గుర్తు చేసుకుంది. అమెరికా- భారత్ సంబంధాలు అత్యున్నత స్థాయిలో కొనసాగాయని పేర్కొంది. ఆయన మృతి పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్ సంతాపం తెలిపారు. నిఖార్సయిన రాజనీతిజ్ఞుడిగా అభివర్ణించారు. తన జీవితాన్ని ప్రజల సేవకు అంకితం చేశారని అన్నారు. 1991లో ఆర్థిక శాఖలో, 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా భారత్‌ను దివాలా అంచుల నుండి రక్షించిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా కొనియాడారు. ఈ మేరకు అధ్యక్షుడి అధికారిక నివాసం.. వైట్ హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ వ్యూహాత్మక దృక్పథం, సాహసోపేత నిర్ణయాలు లేకపోతే అమెరికా- భారత్ మధ్య అపూర్వమైన, అత్యున్నతమైన సహకారం సాధ్యమయ్యేది కాదని జో బైడెన్ చెప్పారు. అమెరికా- భారత్ పౌర అణు ఒప్పందం కార్యరూపంలోకి తీసుకుని రావడం మొదలుకుని ఇండో- పసిఫిక్ భాగస్వామ్య దేశాల మధ్య మొట్ట మొదటి క్వాడ్‌ను ప్రారంభించడంలో మన్మోహన్ సింగ్ ఎంతో సహాయ సహకారాలను అందజేశారని జో బైడెన్ గుర్తు చేసుకున్నారు. భారత్ సహా ప్రపంచ దేశాల భవిష్యత్‌కు దిశానిర్దేశం చేయగలిగారని, భావి తరాల కోసం పురోగమన బాటలు వేశారని అని చెప్పారు.

## ప్రొవైడర్

ఆమోదం తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వైద్య ఆరోగ్య శాఖపై శనివారం సీఎం సమీక్ష చేశారు. వైద్య శాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై వైద్య ఆరోగ్య శాఖ దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. 104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధానాన్ని పైలెట్‌గా ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్ కార్డ్ ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సీఎం అన్నారు. సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి వచ్చే అవసరం లేకుండా...సాంకేతికత ద్వారా వైద్య సాయం పొందే పరిస్థితి తీసుకురావాలని సీఎం అన్నారు. వైద్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రచించాలని సీఎం సూచించారు.

**కొత్త అంబులెన్స్‌ల కొనుగోలుకు నిర్ణయం :** ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం, 108, 104 సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవను బీమా విధానంలో తీసుకువచ్చి నాణ్యమైన వైద్యసేవలు అందించే విషయంపైనా అధికారులతో సీఎం చర్చించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 108, 104 సర్వీసులకు విడివిడిగా ఆపరేటర్లు ఉండేవారు. 2020 తరువాత కాల్ సెంటర్‌తో కలిపి ముగ్గురు ఆపరేటర్ల ద్వారా సేవలు అందించారు. ప్రభుత్వం నేడు మళ్లీ కొత్తగా టెండర్లకు వెళ్లనున్న నేపథ్యంలో సింగిల్ ఆపరేటర్ ద్వారా మూడు సేవలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న 108 సర్వీసులు అందిస్తున్న 190 అంబులెన్స్‌లు ఫిట్‌నెస్ కోల్పోయాయి. 2016లో కొనుగోలు చేసిన వీటిని మార్చాల్సి ఉంది. ఇందులో 54 వాహనాలు 5 లక్షల కి.మీ కంటే ఎక్కువ తిరిగి ఉండగా.....65 వాహనాలు 4 లక్షల కి.మీపైగా తిరిగాయి. 71 వాహనాలు 2.5 నుంచి 4 లక్షల కి.మీ తిరిగాయి. వీటిని అన్నింటినీ పూర్తిగా మార్చి కొత్తవాహనాలు కొనుగోలు చేయాలనే ప్రతిపాదనకు సీఎం అంగీకారం తెలిపారు. వీటి కోసం రూ.60 కోట్లు ఖర్చుఅవుతుంది. 104 సర్వీసుల్లో గతంలో ల్యాబ్ టెక్నిషియన్ ఉండేవారు. మైక్రోస్కోప్, స్క్రీనింగ్ పరీక్షలు చేసేవాళ్లు. రాపిడ్ డయాగ్నోస్టిక్ కిట్స్ అందుబాటులో ఉండేవి. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో కీలకమైన 104 అంబులెన్స్‌లను బలోపేతం చేసేందుకు ల్యాబ్ టెక్నిషియన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల టెస్టులు చేసే సౌలభ్యాన్ని మళ్లీ తీసుకురానున్నారు.

**108 సిబ్బందికి అదనంగా రూ.4 వేలు :** 108 సర్వీసులో సిబ్బంది, డ్రైవర్ 12 గంటల పాటు డ్యూటీలో ఉంటారని...వీరికి జీతంతో కలిపి అదనంగా రూ.4 వేలు చెల్లించేవారు. అయితే గత ప్రభుత్వం రూ.2 వేలు మాత్రమే ఇచ్చింది. దీన్ని తిరిగి పెంచి....గతంలో ఇచ్చినట్లు ఇకపై జీతానికి అదనంగా రూ.4 వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆసుపత్రుల్లో చనిపోయిన వారి మృతదేహాలు తరలించేందుకు మహాప్రస్థానం వాహనాలను ఏర్పాటు చేసింది. అయితే ప్రస్తుతం వాటి సంఖ్య పెంచాల్సి ఉందని అధికారులు తెలపగా సీఎం దానికి కూడా అంగీకరించారు. ఇందులో భాగంగా 58 మహాప్రస్థానం వాహనాలను సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా అందుబాటులోకి తేనున్నారు. దీనికి యేడాదికి రూ.9.45 కోట్లు అదనంగా ఖర్చు అవనుంది. ఆసుపత్రుల వద్ద అంబులెన్స్ మాఫియా వంటి ముఠాల ఆగడాలు సాగడానికి వీల్లేదని సీఎం అధికారులకు స్పష్టంచేశారు. ఆత్మీయులను కోల్పోయి బాధల్లో ఉన్న ప్రజలను పీల్చుకుతినే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనిసిఎం సూచించారు.

**ఆరోగ్య బీమాతో నాణ్యమైన వైద్య సేవలు :** ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్లమందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్దతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా....ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభిచనున్నారు. పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్‌లో ఉన్న బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులు అందరికీ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను కూడా పరిశీలించి అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అదే విధంగా జన్ ఔషధి మందుల షాపులను ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చక్కదిద్దుకోవాలి

సారించాల'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. ఎన్నికల్లో ప్రజలు దారుణంగా ఓడించి 11 సీట్లకు పరిమితం చేసినా.. అహంకారం మాత్రం ఆ పార్టీ నాయకులకు పోలేదన్నారు. రాయలసీమ ప్రజల సహనంతో వైసీపీ నాయకులు ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డి దాడి చేసిన కార్యాలయ ఆవరణను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం సాయంత్రం పరిశీలించారు. కడప రిమ్స్ లో చికిత్స పొందుతున్న జవహర్ బాబుని పరామర్శించిన అనంతరం.. నేరుగా గాలివీడు మండలం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. ఘటన జరిగిన తీరును కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం జరిగిన సంఘటన తాలూకా వివరాలను, జవహర్ బాబుపై దాడి జరిగిన కార్యాలయ గదిని పరిశీలించారు. సిబ్బందిని పిలిచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని మీడియాతో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నేను ఉద్యోగుల్లోనూ, రాయలసీమ ప్రజల్లోనూ ఆత్మస్థైర్యం నింపడానికి ఈ పర్యటనకు వచ్చాను. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పడుతున్న కష్టాల నుంచి మెల్లగా బయటకు వస్తున్న తరుణంలో వైసీపీ నాయకులు మళ్లీ రౌడీయిజం, గూండాయిజం అంటూ పేట్రేగిపోతున్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మర్చిపోయినట్లున్నారు. ప్రజలపై, అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ ఇష్టానుసారం దాడులకు తెగబడుతున్నారు. మరోసారి ఇలాంటిది జరిగితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. ప్రజలకు అధికారులకు ఏ మాత్రం వైసీపీ నాయకులు కార్యకర్తలు ఇబ్బంది పెట్టిన కఠినమైన చర్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది.

**అభివృద్ధికి సహకరించకపోతే చట్టపరంగా చర్యలు :** అభివృద్ధిలో ముందుకు వెళ్తున్న తరుణంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు సరైన రీతిలో అధికార యంత్రాంగానికి స్పందించకపోతే తగిన రీతిలో చర్యలు ఉంటాయి. గాలివీడు ఎంపీపీగా ఉన్న వ్యక్తి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆమోదాలు పంపడం లేదని అధికారుల ద్వారా తెలిసింది. దీనిపై చట్టపరంగా నిబంధనలు అనుసరించి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అభివృద్ధి కార్యక్రమాలను ఆమోదించకపోవడం వెనుక కారణాలపై నోటీసు ఇచ్చి 14 రోజులు వేచి ఉన్న తర్వాత సరైన స్పందన లేకపోతే చట్టపరంగా తగిన విధంగా ముందుకు వెళ్తాం. వేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గుర్తించాలి. ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే దానిని ప్రోత్సహించాలి. అలాకాకుండా ఇష్టానుసారం అడ్డు తగిలితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. అన్నమయ్య జిల్లాలో రూ.70 కోట్ల పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని, సంక్రాంతి నాటికి పూర్తవుతాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం కొత్త దశలో ఆంధ్రప్రదేశ్ తీసుకువెళ్తుంది.

**రాయలసీమ యువత ఇక చూస్తూ ఊరుకోదు :** గతంలో మాదిరి మేం చేసిందే చట్టం... మేము ఇచ్చిందే తీర్పు అంటే- రాయలసీమ యువతరం ఇప్పుడు చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదు. రాయలసీమ ఎవరి జాగీరూ కాదు. రాయలసీమ యువతకు ఉపాధి కావాలి. మారుతున్న కాలానికి తగినట్లుగా వారి జీవితాలు మారాలి. దీని కోసం యువత వేచి చూస్తున్న సమయంలో కావాలని గొడవలు సృష్టించి, వైషమ్యాలు సృష్టిస్తే యువతరం తగిన బుద్ధి చెబుతుంది. రాయలసీమ యువత ఇప్పుడు మార్పు కోరుకుంటుంది. తరతరాలుగా వస్తున్న అహంకార ఆధిపత్య ధోరణిని ఏమాత్రం సహించే పరిస్థితి లేదు.

**అధికారంలో ఉన్నాను కాబట్టి జాగ్రత్తగా మాట్లాడుతున్నాను :** వైసీపీ నాయకుల ఆధిపత్య ధోరణి, వారి అహంకారం తగ్గడం లేదు. వారి అహంకారానికి ఎవరు అడ్డు వచ్చినా దాడులకు తెగబడి ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తున్నారు. కులాలతో, మతాలతో సంబంధం లేకుండా.. ఎవరైనా సరే వారికి ఎదురు చెబితే దాడులు చేస్తూ ఆనందం పొందుతున్నారు. నేను రాయలసీమ గడ్డపై నిలబడి చెబుతున్నాను. ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలు మళ్లీ వేస్తే ఇక్కడే క్యాంపు కార్యాలయం పెట్టి మీ అందరూ లెక్కలు చూసి మరీ వెళ్తాను. రాయలసీమ యువత నైపుణ్యాన్ని పెంచేలా, వారికి ఉపాధిదారులు చూపేలా కూటమి ప్రభుత్వం బలంగా పనిచేస్తుంది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సరికొత్త ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణ లక్ష్యంగా ముందుకు వెళ్తోంది. కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకుల చేష్టలపై సంయమనం పాటిస్తోంది. మా సహనాన్ని చేతగానితనంగా భావించొద్దు. తప్పు చేసిన వారి ఇంటికి వచ్చి మరి లాక్కొచ్చి కటకటాలలోపెడతాం. అధికారంలో ఉన్నాను కాబట్టి చాలా పద్ధతిగా మాట్లాడుతున్నాను. అనవసరంగా సమస్యలు సృష్టించి అభివృద్ధికి విఘాతం కలిగించాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదు. జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తున్న యువతరం వైసీపీ చేస్తున్న అరాచకాలపై తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇలాంటి నాయకులను రాజకీయాల నుంచి తరిమికొట్టే రోజులు మరింత దగ్గరగా ఉన్నాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. గాలివీడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వస్తున్న సమాచారం తెలుసుకున్న యువతరం, మహిళలు.. గాలివీడు రోడ్డుకు ఇరువైపులకి పెద్ద ఎత్తున చేరారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. యువతరం పెద్దఎత్తున ఇతర గ్రామాల నుంచి కూడా తరలివచ్చి ఉప ముఖ్యమంత్రివర్యులకు తమదైన రీతిలో కేరింతల స్వాగత మాల వేశాయి.

## రాసుకోండి

చర్యలు తీసుకుంటామని అధినేత జగన్ అభయమిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల తనను కలిసిన కార్యకర్తలు రెడ్ బుక్ వేధింపులను జగన్ దృష్టికి తీసుకువెళితే అందుకు ప్రతిస్పందనగా కార్యకర్తలు ఎవరికి వారు రెడ్ బుక్ ఓపెన్ చేయాలని జగన్ చెబుతున్నారని సమాచారం. రెడ్ బుక్ అనగానే మంత్రి నారా లోకేశ్ టక్కున గుర్తుకు వస్తారు. ప్రతిపక్షంలో ఉండగా 2023లో యువగళం పాదయాత్ర చేసిన లోకేశ్ అప్పట్లో అధికార పార్టీ నేతలు, అధికారులు టీడీపీ కార్యకర్తలను వేధిస్తున్నారని, అటువంటి వారి పేర్లను ఎర్ర బుక్ లో రాస్తున్నానని, తాము అధికారంలోకి రాగానే వడ్డీతో సహా తిరిగి చెల్లించే బాధ్యత తాను తీసుకుంటానని విస్తృతంగా ప్రచారం చేశారు. చెప్పినట్లే అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్కులో పేర్లు ఉన్నాయని చెబుతున్న అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా వెయిటింగులో పెట్టేశారు. పోలీసు అధికారులనైతే వీఆర్ కు పంపారు. అదేవిధంగా మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కేసులు నమోదు చేయడంతోపాటు వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు చేశారు. ఇప్పటికే రెడ్ బుక్ లో రెండు చాప్టర్లు పూర్తి చేశామని, త్వరలో మూడో చాప్టర్ తెరుస్తానని మంత్రి హోదాలో లోకేశ్ స్వయంగా ప్రకటించారు. దీంతో వైసీపీ నేతలు, కార్యకర్తలు అప్పట్లో వైసీపీకి అనుకూలంగా పనిచేశారని ప్రచారంలో ఉన్న అధికారులు రెడ్ బుక్ పేరు చెబితేనే హడలిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో నేతలు, కార్యకర్తలు రెడ్ బుక్ అమలుపై మాజీ సీఎం జగన్ కు వరుస ఫిర్యాదులు చేస్తున్నారు. అదేవిధంగా ఢిల్లీలో ధర్నా చేసిన సమయంలో కూడా జగన్ రెడ్ బుక్ పై తీవ్ర ఆరోపణలు చేశారు.

## ఇదో రకం మాయ ధాన్యం

రైతులకు సక్రమంగా డబ్బు చెల్లించే విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయి. సకాలంలో ధాన్యం డబ్బులు అందక రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమయ్యేది. ఇలాంటి పరిస్థితి కూటమి ప్రభుత్వంలో తలెత్తకూడదని సీఎం చంద్రబాబు భావించారు. ధాన్యం సేకరణకు నిధులు అందుబాటులో ఉంచారు. దీంతో రెండు నెలల కాలంలో 24,25,204 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందుకోసం రూ.5,584 కోట్లు చెల్లించారు. ఇంటి నుంచి మిల్లుకు ధాన్యం చేరిన గంటల వ్యవధిలోనే డబ్బు పడిపోతుండటంతో రైతులు కూడా దళారులను కాదని ప్రభుత్వానికే నేరుగా విక్రయిస్తున్నారు. అయితే కొంతమంది మిల్లర్లు తమ మాయాజాలంతో ధాన్యం డబ్బును కొట్టేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంటల వ్యవధిలో డబ్బు వచ్చిపడుతుండటంతో చాలా మంది మిల్లర్లు కొద్దిమంది దళారులతో కుమ్మక్కై ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ధాన్యం సేకరించకుండానే రైతుల పేర్లను నమోదు చేస్తూ వారి నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు లెక్కలు చూపుతూ ప్రభుత్వం నుంచి డబ్బు కొట్టేస్తున్నారు. ఈ డబ్బుతో పక్క రాష్ట్రాల నుంచి ధాన్యం కొంటూ ప్రభుత్వానికి లెవీ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఎక్కువగా ఈ దందా కనిపిస్తోంది. ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలకు ఒడిశాతో సరిహద్దు ఉంది. ఈ మూడు జిల్లాలకు చెందిన చాలా రైసుమిల్లులు రాజకీయ నాయకుల చేతిలో ఉన్నాయి. వీరు తమ పలుకుబడితో ధాన్యం సేకరించకుండానే రైతుల నుంచి తమ మిల్లుకు ధాన్యం వచ్చాయని తప్పుడు లెక్కలు చూపుతున్నారు. దీనివల్ల వ్యాపారులు, దళారుల అకౌంట్లలో డబ్బు పడుతోంది. ప్రభుత్వం క్వింటాకు రూ.2360 చెల్లిస్తోంది. ధాన్యం అమ్మిన వెంటనే రూ.2300 చెల్లిస్తుంది. రూ.60 ట్రాన్స్ పోర్టు చార్జిల కింద కొద్ది రోజుల తర్వాత చెల్లిస్తారు. అయితే ఈ క్రాప్ కింద నమోదైన రైతులకే ఈ డబ్బు అందుతుంది. వాస్తవానికి రాష్ట్రంలో చాలా మంది రైతులు డి.పట్టా భూములు, కౌలుకు తీసుకున్న పొలాల్లో ధాన్యం పండిస్తున్నారు. డి.పట్టా భూములకు ఈ.క్రాప్ అమలు చేయడం లేదు. అదేవిధంగా కౌలు భూముల్లో పండించిన ధాన్యం డబ్బులు రైతు అకౌంటుకి చెల్లస్తారు. దీంతో కౌలు రైతులు భయపడి ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారు. ఇలా లక్షల మంది రైతులు తప్పనిసరిగా ప్రైవేటు వ్యాపారులు, దళారులు, మిల్లర్లనే ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది మిల్లర్లకు వరంగా మారుతోంది. ప్రతి ఏడాది మిల్లర్లు ఎంత మొత్తం లెవీ ఇచ్చేది ప్రభుత్వంతో ముందుగా ఒప్పందం చేసుకుంటారు. ఆ మేరకు ప్రభుత్వం రైతుల నుంచి చెల్లించిన ధాన్యంతోపాటు తాము ప్రైవేటుగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని లెవీకి తరలిస్తారు. మిల్లర్లు ప్రైవేటుగా కొనుగోలు చేయడానికి సొంత డబ్బు వెచ్చించాల్సివుంటుంది. అయితే ఈ ఏడాది మాత్రం పూర్తిగా ప్రభుత్వ డబ్బుతోనే వ్యాపారం చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో చాలా మంది మిల్లర్లు తమకు రైతుల నుంచి ధాన్యం రాకపోయినా, వచ్చినట్లు ఇన్వాయిస్లు పెట్టి రైతుల అకౌంట్లలో డబ్బు జమ చేయిస్తున్నారు. ఈ డబ్బును తీసుకుని పక్క రాష్ట్రంలోనూ డీ.పట్టా, కౌలు భూముల్లో పండించిన ధాన్యం కొనుగోలు చేస్తూ హాయిగా వ్యాపారం చేసుకుంటున్నారు. ఇలా ఒక్కో రైసు మిల్లరు కనీసం రూ.కోటి సంపాదించేలా ప్లాన్ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో అధికారులకు ఈ దందాపై అవగాహన ఉన్నా, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోడానికి వారు కూడా సహకరిస్తున్నారు. ధాన్యం సేకరించకపోయినా, ముందుగా ధాన్యం మిల్లుకు చేరినట్లు ఇన్వాయిస్లు జారీ చేసి డబ్బు విత్ డ్రా చేస్తూ ప్రభుత్వ కళ్లకు గంతలు కడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తే రేషన్ బియ్యం బాగోతంలానే ధాన్యం అక్రమాలు బయట పడే అవకాశం ఉందంటున్నారు.

## ఈడీ నోటీసులు!

బీఆరెస్స్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొంది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్.ఎం.డీ.ఏ. మాజీ చీఫ్ ఇంజినీర్ బీ.ఎల్.ఎన్. రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కేటీఆర్ కంటే ముందే.. అంటే.. జనవరి 2, 3 తేదీల్లో విచారణకు రావాలని అరవింద్ కుమార్, బీ.ఎల్.ఎన్. రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొంది. దీంతో... నూతన సంవత్సరం మొదట్లో తెలంగాణ రాజకీయాల్లో హాట్ హాట్ టాపిక్స్ తెరపైకి వచ్చే అవకాశం ఉందనే చర్చ తెరపైకి వచ్చింది. కాగా... ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో కేటీఆర్ ను ఏ1 గా పేర్కొంటూ ఏసీబీ ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయగా.. ఆ ఎఫ్.ఐ.ఆర్. ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీ.ఎం.ఎల్.ఏ) ప్రకారం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్ట (ఈడీ) అధికారులు కేటీఆర్, అర్వింద్ కుమార్, బీ.ఎల్.ఎన్. రెడ్డిపై ఈడీ కేసు నమోదు చేశారు.

## ఒక్కరే వద్దన్నారు

ప్లాన్ చేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో తన సతీమణి పేర్ని జయసుధను అరెస్టు చేస్తామంటే ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా పేర్ని నాని బయటపెట్టారు. మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ పేరిట ఉన్న గొడౌన్లను పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ గొడౌన్లలో రెండు కోట్ల రూపాయల విలువైన రేషన్ బియ్యం మాయమైందని ప్రభుత్వం కేసు పెట్టిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ప్రధాన నిందితురాలిగా గుర్తించారు. దీంతో గత 20 రోజులుగా ఆమె అండర్ గ్రౌండ్ లో ఉన్నారు. భార్యతోపాటే మాజీ మంత్రి నాని కూడా గత కొద్ది రోజులుగా బయటకు రాలేదు. అయితే ఈ కేసుపై న్యాయపోరాటం చేస్తున్న నాని... తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేస్తూ తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. గొడౌన్ అద్దెకిస్తే డబ్బు వస్తుందనే ఆశతోనే పౌరసరఫరాల శాఖతో ఒప్పందం చేసుకున్నామని, అంతకుమించి వేరే నేరాలు, ఘోరాలు ఏమీ చేయలేదని, అయినా తమ గొడౌన్ లో బియ్యం తగ్గినట్లు చెబుతున్నందున, రూ.1.70 కోట్ల డబ్బును ప్రభుత్వానికి చెల్లించేందుకు ముందుకు వచ్చామని పేర్ని నాని చెప్పారు. తాము ఏ తప్పూ చేయకపోయినా ఏదో క్రిమినల్ పనులు చేసినట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## అనేదే లేదు

916 కేసులు నమోదు చేశామని డీజీపీ వెల్లడించారు. 2024లో సైబర్ నేరాల ద్వారా మోసగాళ్లు రూ.1,229 కోట్లు తస్కరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టడంపై ఇప్పటిదాకా 572 కేసులు నమోదు చేశామని, ఆయా కేసుల్లో నిందితులపై రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్ తెరుస్తామని చెప్పారు. మార్చి 31 నాటికి కమాండ్ కంట్రోల్ కార్యాలయంతో 1 లక్ష సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తామని చెప్పారు. ఇప్పటికే 25 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈగల్' వ్యవస్థ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ప్రజల్లోకి బలంగా వెళుతోందని అన్నారు. గంజాయి కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని గిరిజనులకు చెబుతున్నామని డీజీపీ వెల్లడించారు. ఇక, దేశంలో తొలిసారిగా ఏపీలోనే 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా పోలీసులు 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ప్రారంభించారని వివరించారు. నేరాల నమోదు నుంచి కేసు విచారణ వరకు 'స్మార్ట్ పోలీస్ ఏఐ' సాంకేతికత సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ డిసెంబర్/29/2024

www.viswamvoice.com




## క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా
# ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్



**రాజవొమ్మంగి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి మండలం అనంతగిరి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మార్త బుజ్జి. యంగ్ ఫైర్ లిటిల్ సోల్జర్స్ యూత్ ఎమ్మెల్యే శిరీష దేవికి విజయ భాస్కర్ కు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ ప్రజలందరికీ క్రిస్మస్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల శ్రేణులు, దైవజనులు, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే
# కఠిన చర్యలు

### ఎటపాక సీఐ కన్నపరాజు నూతన ఎస్సై అప్పలరాజు హెచ్చరిక



**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అల్లూరి జిల్లా, చింతూరు సబ్ డివిజన్ పోలీస్ పరిధిలోని ఎటపాక సర్కిల్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ఎటపాక సిఐ ఎం.కన్నపరాజు, నూతన ఎస్సై జి.అప్పలరాజు హెచ్చరించారు. ఎటపాక డివిజన్ పరిధిలో కోడి పందేలు, పేకాట, గంజాయి రవాణాకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కన్నపరాజు, ఎస్సై జి.అప్పలరాజు హెచ్చరించారు. రానున్న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బెల్ట్ షాపుల్లో సిట్టింగులు నిర్వహించవద్దని, అర్ధరాత్రి రోడ్లపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించవద్దని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# యాత్రికుల సౌకర్యాల కల్పనకు కృషి

### దేవదాయ శాఖ కమిషనర్ కమిషనర్‌కు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ డిసి



**ఆత్రేయపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిం చేందుకు కృషి చేస్తున్నట్లు ఎపి దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్య నారాయణ అన్నారు. శనివారం ఆయన వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ డిసి నల్లం చక్రధర రావు, ఆలయ అర్చకులు, సిబ్బంది. ఆలయ మర్యాదలతో పూర్ణకుం భంతో స్వాగతం పలికారు . స్వామివారి దర్శనం అనంతరం ఆలయ డిసి తో ఆయన సమీక్షించారు. శనివారం ఏ మేర భక్తులు వస్తారు వారికి ఏమీ సౌకర్యాలు కల్పిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూలైన్లో యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిం చాలన్నారు. వద్ధులకు, వికలాంగులకు దర్శనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

## పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి
# ఇప్పుడు ధర్నాలా ?

### వైకాపా నిరసన ధర్నాను ప్రజలు నమ్మరు : ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచిందంటూ దానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఆ పార్టీ చేసిన ధర్నాను గమనిస్తే... అది చివరకు జగన్ నే కించ పరిచే విధంగా ఉందని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ అభివర్ణించారు. ముఖ్యమంత్రిగా జగన్ పెంచిన విద్యుత్ చార్జీల మీద ఆ పార్టీ నాయకుల చేతనే ధర్నా చేయించు కోవడం అనేది విడ్డూరంగా ఉందని, జగన్మోహన్ రెడ్డి 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ఆమె గుర్తు చేశారు. శుక్రవారం వైకాపా చేసిన విద్యుత్ చార్జీల నిరసనకు ప్రతిస్పందనగా ప్రత్తిపాడులో ఆమె మీడియాతో శనివారం మాట్లాడారు. గత ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ చార్జీలు ఇప్పుడు వారే తగ్గించమని అడగడం నిజంగా వారి తుగ్లక్ ఆలోచనలకి నిదర్శనంగా అనిపిస్తోంది అన్నారు. వాస్తవంగా గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని వ్యవసాయ రంగం, దాని అనుబంధ రంగాలు, విద్య, వైద్య, విద్యుత్ రంగం ఇలా వ్యవస్థ ఏదైనా అన్ని వ్యవస్థలను నాశనం చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భ్రష్టు పట్టించారని సత్యప్రభ ఆరోపించారు. అవగాహన లేని, అసమర్థ పాలనతో 5 ఏళ్ల పాటు ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేసి, పది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల పేదల నుండి కోట్ల రూపాయలు వసూలు చేసారని ఆమె ఆరోపించారు. వైకాపా నాయకులకి రాష్ట్రంలో ఏం జరుగుతోంది అనేది అవగాహన లేదని ఆరోపిస్తూ ... ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను ఏవిధంగా పెంచిందీ, ట్రూ అప్ అంటే ఏమిటి. ఈఆర్సీ 2021 నుండి 2024 వరకూ ఏవిధంగా డైరెక్షన్ ఇచ్చింది అనేది ఆ పార్టీ అవగాహన ఏర్పరుచుకొంటే మంచిదని సూచించారు. సోలార్, విండ్ కంపెనీల పెట్టుబడిదారులను భయపెట్టి రాష్ట్రం నుండి జగన్ వెళ్ళగొట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారం చేపట్టిన



2019 నాటికి ఈ రాష్ట్రంలో మిగిలు విద్యుత్తు ఉండగా, 2024 నాటికి ఆ ప్రభుత్వం విద్యుత్తు రంగాన్ని పూర్తిగా నాశనం చేసారు. అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ వ్యవస్థను పాడుచేసి ప్రజలపై పన్నుల భారం వేసారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈనాడు అసత్య ఆరోపణలతో ధర్నాలు చేసినంత మాత్రాన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు నమ్ముతారని అనుకోవడం భ్రమే అన్నారు. రాష్ట్రంలో 20,000 మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవే. ఇందువల్లనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగు తున్నాం. అలాగే ఎస్సీ, ఎస్టీ, కొందరు బిసి కుల వృత్తిదారులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తును, ఆక్వా రైతులకు రూ. 1.50 పైసలకే ఒక యూనిట్ విద్యుత్ ఇవ్వగలుగు తున్నామని వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ప్రగతి పదంలోకి తీసుకెళ్తోంది. ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. ధర్నాల పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని ఆ పార్టీకి ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో ఏలేశ్వరం ఎంపిపి. గొల్లపల్లి నరసింహం (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

# 246 కోట్లతో రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధి

### మరో రూ.123 కోట్లతో ప్రతిపాదనలు... డ్వాక్రా సంఘాలకు రూ.116 కోట్లు పంపిణీ
### పార్టీలకు అతీతంగా సంక్షేమం అమలు : మీడియా సమావేశంలో మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గంలో రూ. 246 కోట్లు హెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. శనివారం ఆయన రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు పూర్తయిన సందర్భంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, కక్ష సాధింపు లేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ముఖ్యంగా రామచంద్ర పురం నియోజవర్గంలో రోడ్ల మరమ్మత్తుల కోసం ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ద్వారా రూ.15 కోట్లు హెచ్చించి పనులు చేస్తున్నట్టు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా రూ. 9.72 కో ట్లతో, డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు రూ.116 కోట్లు అందించామన్నారు. ఇటీవల వరదల వల్ల జరిగిన పశువు నష్టం, కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం,పశు వుల షెడ్ల నిర్మాణం వంటి పనులకు నిధులు కేటాయించమన్నారు. గడచిన ఆరు నెలల్లో రూ. 246 కోట్లతో రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధి చేసామని తెలిపారు. నియోజవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కింద రూ.73. 84 కోట్లు పంపిణీ చేసామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 46 మంది నిరుపేదలకు రూ.86 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని ప్రకటించారు.గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టేసారని విమర్శించారు. పలుమార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపా రన్నారు.తగదునమ్మా అంటూ ఇప్పుడు నిరసనలు వ్యక్తం చేయడం,కూటమి ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నంలో భాగమ న్నారు. సిఎం చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో 1.5 లక్షల ఉపా ధ్యాయ పోస్టులు నియామకం చేపట్టామన్నారు. ప్రస్తుతం మెగా డీఎస్సీ ద్వారా సుమారు 16,450 ఉపాధ్యాయ పోస్టులు నియామ కానికి కసరత్తు జరుగుతుందన్నారు. జగన్ హయాంలో ఒక ఉద్యోగ మైన ఇచ్చారా అని ప్రశ్నించారు.

**వెంకటాయపాలెం కమ్యూనిటీ హాల్‌పై అనవసర రాద్ధాంతం : వైఎస్ఆర్సిపి అవినీతిపై చర్చించేందుకు డిబేట్‌కు సిద్ధం**

రామచంద్రపురం నియోజవర్గంలోని వెంకటాయపాలెం గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ విషయంలో వైఎస్ఆర్సిపి నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు.భవన నిర్మాణం పూర్తకుండనే అనధికారికంగా అద్దెకు ఇవ్వడఓ పై వచ్చిన ఫిర్యాదు మేరకు అన్ని ఆధారాలతో మండల జెఈ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.నిజా నిజాలు తెలుసుకోకుండా తనపై నిందలు వేయడం సారికాదు అన్నారు.ఈ విషయమై జిల్లా ఎస్పీ విచారణ అధికారిని నియమించారని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. వెంకటాయపాలెం సర్పంచ్,రాజ్యసభ సభ్యులు పిల్లి.సుభాష్ చంద్రబోస్,అతని కుమారుడులు వాస్తవాన్ని వక్రీకరిస్తూ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.గత వైసిపి పాలనలో జరిగిన అవినీతిపై పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎందుకు ప్రశ్నించలేదని మంత్రి సుభాష్ ప్రశ్నించారు. పైగా తమ పార్టీలో కి రానందుకే తమపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. వైసిపి నాయకులను పార్టీలోకి ఆహ్వానించే అవసరం తమకు లేదన్నారు. నవరత్నాల పేరుతో రాష్ట్రాన్ని ముంచేశారని ఎద్దేవా చేశారు.జగనన్న కాలనీ లేఅవుట్ల ల్యాండ్ ఫిల్లింగ్,ఈ క్రాప్ ఇన్సూరెన్స్ లో, ద్రాక్షారామ దేవాలయంలో, రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో జరిగిన అవినీతిపై డిబేట్ కు రావాలని మంత్రి సవాల్ విసిరారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దూరమని,అదే సమయంలో జరిగే అవినీతిని సహించబోమని మంత్రి సుభాష్ హెచ్చరించారు.



## ఎంత మేర ఆక్వా చెరువులున్నది
# నివేదిక సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్

**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**
అమలాపురం డిసెంబర్ 28: సముద్ర తీర ప్రాంత ఆక్వా జోన్ మరియు ఆక్వాయేతర జోన్లలో ఎంత మేర విస్తీర్ణంలో ఆక్వాచెరువులు ఉన్నది జి యో కోఆర్డినేట్స్ మ్యాపులతో సహా బృందాలు సర్వే ఆధారంగా కచ్చితత్వంతో కూడిన నివేదికలను సమ ర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు కాలుష్య నియంత్రణ మండలి భూగర్భ జల శాఖ, మత్స్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి కోస్టల్ రీజియన్ జోన్ కోస్తా తీర ప్రాం త మేనేజ్మెంట్ హరిత ట్రిబ్యు నల్ మరియు భూగర్భ జల శాఖ మరియు కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలు ఆచరణ ఆక్వా చెరువుల అనుమ తులు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మత్స్య ,రెవెన్యూ ,వ్యవసాయ శాఖల అధికారులతో సర్వే బృందాలు నియమించి ఆక్వా జోన్ ఆక్వాయేతర జోన్లలో ఎంత మేర విస్తీర్ణంలో చెరువులు ద్వారా ఆక్వా సాగు సాగుతున్నది క్షేత్ర స్థాయిలో నిశితముగా పరిశీలించి నివేదికలను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా సాగులో ఉన్న చెరువులకు అనుమతులు ఉన్నది లేనిది మార్గదర్శకాలు ఆచరిస్తున్నది లేనిది నివేదికలో పొందుప రిచి సమర్పించాలన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న 46 వేలు ఎకరాలకు, ఆక్వా జోన్లో లేని ఏడు వేల ఎకరాలకు గ్రామ, మండల, డివిజన్ వారీగా ఆక్వాజోనేషన్ టైపును నిర్ధారించాలన్నారు. నూతనంగా వెలువడిన జీవో ఎంఎస్ నెంబర్ 7 ప్రకారం ఆక్వా చెరువుల అనుమ తులను మంజూరు చేయా లని సూచించారు. భూగర్భ జల శాఖ వారి మార్గదర్శ కాలు ప్రకారం పంట కాలువల నదీ పరివాహక జలాలను మాత్రమే ఆక్వా సాగుకు వినియోగించాల్సి ఉందని లేదా ఉప్పు నీటిని, భూగర్భ జలాలను వినియోగిస్తున్నది పరిశీలన చేసి నివేదిక సమర్పించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సూత్రాల ప్రకారం పెద్ద పెద్ద ఆక్వా చెరువులకు చుట్టూ సీ పేజ్ డ్రెయిన్లు/గార్ల్యాండ్ డ్రైయిన్లు ద్వారా ఊట నీరు పారే సౌకర్యం ఉన్నది లేనిది పరిశీలించాలన్నారు. సబ్ డివిజనల్ స్థాయి కమిటీ పరిధిలో సంబంధిత డివిజనల్ రెవిన్యూ అధికారి ఐదు హెక్టార్ల లోపు చెరువులకు అనుమతులు మంజూరు చేస్తూ ఐదు హెక్టార్ల విస్తీర్ణం పైబడిన ఆక్వా చెరువుల అనుమతులు మంజూరు కొరకు కోస్టల్ ఆక్వా అథారిటీ విభాగానికి పంపాలన్నారు. కోస్టల్ రీజియన్ జోన్ నిబంధనలు పాటిస్తున్నది లేనిది పర్య వేక్షించాలన్నారు. కోస్టల్ ఆక్వాజోన్ అథారిటీ మార్గదర్శకాలు అనుగుణంగా జియో కోఆర్డినేట్స్ మ్యా పింగ్ , చెరువుల రన్నింగ్ కండిషన్స్ పరిశీలన చేసి వివరాలు క్షుణ్ణంగా రూపొం దించి నివేదికలను సమర్పిం చాలని ఆదేశించారు. హరిత ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా సాగులో ఉన్న చెరువుల రద్దుకు సంబంధించి వైనతేయి నదిని ఆనుకొని ఉన్న గొల్లపాలెం కరవాక, గోగన్నమఠం లలో కొనసాగుతున్న రద్దు చర్యలు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఇన్చార్జ్ ఆర్డిఓ కె.మాధవి, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ శంకర్రావు, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు, భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు శివప్రసాద్, మత్స్య అభివృద్ధి అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ తరువాత కొత్త ఆలోచనతో పాలన చేసిన మన్మోహన్ సింగ్

### మాట్లాడ్డం కన్నా వినడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తి.. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని నిలబెట్టారు
### భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ వ్యక్తి మన్మోహన్.. మాజీ ప్రధానితో అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఉండవల్లి నివాళి

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ తర్వాత కొత్త ఆలోచనలతో పాలన సాగించిన డా మన్మోహన్ సింగ్ దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిక్కించదగ్గ వ్యక్తి అని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ కీర్తించారు. మాజీ ప్రధాని డా మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలియజేస్తూ స్థానిక ప్రకాశంనగర్ లోని ధర్మంచర హాలుపైన గల బుక్ బ్యాంకులో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడారు.తొలుత డా మన్మోహన్ చిత్రపటానికి ఉండవల్లిలో పాటు ఎస్ ఎన్ రాజా,అల్లు బాబి,బండారు మధు తదితరులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఉండవల్లి మాట్లాడుతూ ప్రపంచమంతా అల్లకల్లోలంగా దశలో భారత్ దేశాన్ని సంస్కరణ బాట పట్టించిన మాజీ ప్రధాని పి.వి నరసింహారావుకి ప్రధాన అస్త్రం, కుడి భుజం డా. మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు.అటువంటి వ్యక్తి కాలం చెయ్యడం బాధాకర మన్నారు.అయితే 92 సంవత్సరాల పూర్తి జీవితం గడిపారని ఉండవల్లి పేర్కొంటూ సుదీర్ఘమైన జీవితం గడిపిన మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పిస్తున్నానన్నారు. ప్రపంచం మొత్తం 1990 దశకంలో ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని ఇబ్బందుల్లో ఉందని, ముఖ్యంగా సంస్కరణలు వల్ల సోవియట్ యూనియన్ పతనం కావడం ఇందుకు ప్రధాన కారణమని ఉండవల్లి గుర్తుచేసారు. ఆ సమ యంలో డా. మన్మోహన్ సింగ్ ఎంతో సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేశారని, ఫలితంగా అప్పట్లో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారని అయినా సరే, మన్మోహన్ సింగ్ సంస్కరణలు పక్కగా అమలుచేసి, దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించారని అన్నారు. అంతకు ముందు చంద్ర శేఖర్ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక సలహాదా రుడిగా మన్మోహన్ సింగ్ ఉండడం, ఆర్థిక వ్యవస్థ కుదేలవ్వడంచూశామని గుర్తుచేశారు. అయితే డా మన్మోహన్ ని ఆర్థిక మంత్రిగా ఎలా చేసారని సాక్షాత్తూ చంద్రశేఖర్ వ్యంగ్యంగా మాట్లాడారని, ఇలా ఎన్నో విమర్శలు రావడంతో జేబులోనే రాజీనామా పత్రాన్ని పెట్టుకుని డా మన్మోహన్ తిరిగేవారని ఉండవల్లి ప్రస్తావించారు. ఆర్థికం చూసుకో రాజకీయంగా



ఏమొచ్చినా నేను చూసుకుంటానని పివి ఇచ్చిన భరోసాతో డా మన్మోహన్ సమర్థవంతంగా ఆర్థిక సంస్కరణలను అమలు చేసారని ఆయన పేర్కొన్నారు. బహిరంగ సభల్లో ఆకట్టుకునేలా మాట్లాడలేకపోయినా, మౌన మునిలా ఉంటారని విపక్షాలు విమర్శలు చేసినా ప్రతి నెలా ప్రెస్ మీట్ నిర్వహించేవారని, ఎన్నో ప్రశ్నలకు సమాధానాలిచ్చి తన సమర్థత ఏమిటో నిరూపించు కున్నారని ఉండవల్లి చెప్పారు. సాధారణంగా ఎక్కుమంది మాట్లాడానికి ప్రాధాన్యత ఇస్తారని అయితే డా మన్మోహన్ సింగ్ వినడానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని,ఎవ్వరూ చెప్పినా వింటారు, వినడం అన్నది ఆయన దగ్గర చూసి నేర్చుకోవాలి అని ఉండవల్లి చెప్పారు. అనంతపురం, విశాఖపట్నం సభల్లో డా మన్మోహన్ ప్రసంగాలను అనువదించే అవకాశం రావడం, విశాఖ సభలో అయితే ప్రజలు చప్పట్లు కొట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో తాను బాగా గుర్తుండిపోయానని, తనను పేరు పెట్టి పిలవడం మరిచిపోలేని ఒక గొప్ప అనుభూతిగా ఉండవల్లి వ్యాఖ్యానించారు. నోరు ఎత్తని వాడు, నోట్లో నాలుక లేని వాడు అంటూ విపక్షాల నుంచి విమర్శలు ఎదుర్కొన్న వ్యక్తి ప్రధాని అవ్వడం సాధారణమైన విషయం కాదన్నారు. రాజీవ్ గాంధీ చనిపోయి అల్లకల్లోలం గా పరిస్థితులు ఉన్నప్పుడు, పి.వి. నరసింహారావు ను ప్రధానిగా తీసుకువచ్చారని, అలాగే దేశానికి చాలా అవసరం ఉంది కాబట్టే సోనియా గాంధీ ప్రధానిగా మన్మోహన్ సింగ్ నీ చేసారని ఉండవల్లి విశ్లేషించారు. ప్రధానిగా డా మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం, రుణమాఫీ, ఉపాధి హామీ పథకం ఇలా ప్రతి పార్లమెంట్ సమావేశంలో ఒక్కొక్క కొత్త స్కీమ్ తెచ్చారని ఉండవల్లి గుర్తుచేశారు. సమాచార హక్కు చట్టం కారణంగానే కదా స్కాం లంటూ ఎన్నో అంశాలు బయటపెట్ట డానికి ప్రతిపక్షాలకు అవకాశం దొరికింది కదా అని ఆయన అన్నారు. ఇక నోట్ల రద్దు గురించి వ్యాఖ్యానించమంటే, ఇది అర్థంలేనిదని, దీనివల్ల 2 శాతం జిడిపి పడిపోతుందని మన్మోహన్ సింగ్ ఊహించి చెబితే 2.2 శాతం జిడిపి పడిపోయిందని తరువాత తేల్చారని, అంతటి గొప్ప ఆర్థిక వేత్త డా మన్మోహన్ సింగ్ అని ఉండవల్లి కీర్తించారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని ఒకసారి కల్సి చెబితే, వెంటనే రాసి ఇమ్మని, రాజ్యసభలో ప్రస్తావించారని, అటువంటి కమిట్మెంట్ ఉన్న వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు.ఆయన మాట్లాడుతుంటే పార్లమెంట్ నిశ్శబ్దంగా మారిపోయేద న్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటన్నారు.



## వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో
# ఘనంగా సర్పంచ్ బాలరాజు జన్మదిన వేడుకలు

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పుల్లేటికుర్రు గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు పుట్టినరోజు వేడుకలు ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో బ్నుల్లయ్య నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి, పూలమ్మానులు వేసి, శాలువాలతో ఘనంగా బాలరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోసంగి సత్యనారాయణ, చందన రమేష్, తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు.



# వెంకన్న ఉత్సవ కమిటీ సమావేశం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం వెంకటేశ్వర స్వామి గుడి వద్ద ఉత్సవ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమలాపురం వెంకన్న బాబు గుడి ఈ ఓ యర్ర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాబోవు ముక్కోటి ఏకాదశి సందర్భంగా క్యాలెండర్ పోస్టర్లు వేయించడం ముక్కోటి సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పలు నిర్ణయా లు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ మెంబర్లు జంగా అబ్బాయి వెంకన్న, మోకా వెంకట సుబ్బారావు,దున్నాల వేణు, గోకరకొండ లక్ష్మణరావు, కుంచె వెంకన్నబాబు, గన్నవరపు సూర్య భాస్కరరావు, ఏ దొరబాబు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రావులపాలెం నారాయణ స్కూల్ బ్రాంచ్‌లో
## గ్రాండ్‌గా నిర్వహించిన మాస్టర్ అరేటర్ ప్రోగ్రాం




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలంలో స్థానిక రావులపాలెం గ్రామంలో అమలాపురం జోన్ పరిధిలో ఉన్న నారాయణ స్కూల్స్ బ్రాంచ్ ల నుండి విద్యార్థిని విద్యార్థుల తో స్పీకింగ్ స్కిల్స్ పెంపొందించడానికి మాస్టర్ అరేటర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమలాపురం జోన్ ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి,సాఫ్ట్ స్కిల్ హెడ్ వేద మేడం స్టూడెంట్స్ సాఫ్ట్ స్కిల్స్ హెడ్ వేద, ప్రముఖ వైద్యులు భీమారెడ్డి,రావులపాలెం సబ్ ఇన్స్పెక్టర్ జి.చంటి పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులపై ర్యాంకులు మార్కులు అంటూ బట్టి పట్టే విధానం కాకుండా వారిలో స్వీయ విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇంటర్వ్యూలు అధిగమించేందుకు స్పీకింగ్ స్కిల్స్ ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా అభినందనీయమని అమలాపురం జోన్ పరిధిలో అన్ని స్కూల్స్ విద్యార్థులను కలిపి ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నారాయణ స్కూల్స్ యాజమాన్యాన్ని అధ్యాపకులు సిబ్బందిని పిల్లలను ఎంతగానో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించార ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం,కోఆర్డినేటర్స్, ఆర్ఐలు, ప్రిన్సిపాల్లు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# రైతు బజార్ రీ ఓపెన్ చేసే దిశగా చర్యలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం డిసెంబర్ 28: నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం నడిబొ డ్డులో ఉన్న రైతు బజార్ పున ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాతి వెల్లడించారు. శనివారం స్థానిక రైతు బజార్ నందు రైతు అవగాహన సదస్సును వివిధ మండ లాలకు చెందిన రైతులు ఉద్యాన, మార్కెటింగ్ మత్స్య శాఖల అధికారులతో నిర్వహించారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గత కొంతకాలం క్రితం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతు బజారులు నెలకొల్పినప్పటికీ వివిధ కారణాలు మూలంగా పూర్తిస్థాయిలో నిర్వహణ జరగడం లేదని గుర్తించి పునరుద్ధరణకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాకు సం బంధించి అమలాపురం రాయవరం, రైతు బజార్ల సమస్యలు ఈనెల 18వ తేదీ రాష్ట్ర వ్యవసాయ ఉద్యాన మార్కెటింగ్ సహకార మత్స్య శాఖల మంత్రి వర్యులు జిల్లా సమీక్ష



కమిటీ సమావేశం దృష్టికి కూడా వచ్చిందని తదనుగుణంగా పునః ప్రారంభానికి చర్యలు చేపట్టినట్లు ఆమె వెల్ల డించారు మార్కెటింగ్ విభాగం వారు రైతు బజారు నిర్వహణకు పటి ష్టమైన చర్యలు చేపట్టాలని, ఉద్యాన శాఖ అధికారులు గ్రామాలలోని కూరగాయలు పండించే రైతులను గుర్తించి దరఖాస్తులు అందించు కూరగాయలను పండించిన నేరుగా రైతులే ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేకుండా విక్రయాలు జరుపుకునే విధంగా చైతన్య పరచాలని ఆదేశించారు. పూర్తిగా దళారీ వ్యవస్థ లేకుండా రైతు బజార్ నిర్వహణకు పటిష్టమైన చర్యలు గైకొనాలన్నారు అన్ని వస్తువులు ఒకే చోట తాజాగా లభ్యమ య్యేలా చికెన్, మటన్ చేపల దుకాణాలను కూడా ఏర్పాటు చేయా లని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సంఘటితంగా కిరాణా దుకాణాలను మూడిం టిని నెలకొల్పాలని ఆదే శించారు.రైతు బజార్ నిర్వాహకులు వినియోగదారుల సౌలభ్యం కొరకు స్థానికంగా ఒక క్యాంటీన్ కూడా నెలకొల్పాలని ఆదే శించారు. స్థానిక పుర పాలక సంఘం వారు రోజువారి రైతు బజార్ వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌కు తరలిస్తూ పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని ఆదేశించారు. ఆర్టీసీ వారు ఉదయాన్నే కూరగాయలు రైతుల సౌలభ్యం కొరకు నిర్దేశిత రూట్లలో బస్సులు నేరుగా రైతు బజార్ వరకు కూరగా యలను, రైతులను కనీస చార్జీలు వసూలు చేస్తూ తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీఓ మరియు జిల్లా రెవెన్యూ అధికారి ఇన్చార్జ్ కే మాధవి జిల్లా ఉద్యాన శాఖాధికారి బి వి రమణ, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు, జిల్లా మార్కె టింగ్ శాఖ అధికారి కె విశాలాక్షి ఉద్యాన శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మద్యం తాగి వాహనమెక్కితే జైలే : ఎస్ ఐ అశోక్

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎవరైనా వాహనదారులు మద్యం సేవించి వాహనం ఎక్కితే జరిమానా పడడంతో పాటు కటకటాల పాలవుతారని ఎస్సై ఎం.అశోక్ హెచ్చరించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని వివిధ కూడళ్ళలో ఆయన ఆధ్వర్యంలో వాహన తనిఖీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపుచున్న చెముడులంకకు చెందిన ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని ఆలమూరు కోర్ట్ లో మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా, మేజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ ఆరునెలల పదిహేను రోజులు జైలు శిక్ష విధించిన విషయం ఎవ్వరు మరువవద్దన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వాహనదారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఇక మీదట కొత్త చట్టాల ప్రకారం శిక్షలు విధించడం జరుగుతుందని వాహనదారులను హెచ్చరించారు. కొత్తగా ప్రవేశపెట్టిన చట్టం ప్రకారం మద్యం తాగి వాహనం నడపడం వల్ల కలిగే మరణాలకు సుమారు ఐదు నుంచి పది ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారని



ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సూర్యచంద్రరావు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న మంత్రి సుభాష్

### శలపాక బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** సాధారణంగా రాజకీయ నాయకులు ఎన్నో హామీలు ఇస్తుంటారు.. పని ఒత్తిడిలో పడి మర్చిపోతుంటారు, ఇది సాధారణంగా జరిగేదే.కానీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాటిస్తే తప్పకుండా నూరు శాతం అమలు చేస్తారని మరోసారి నిరూపించుకున్నారు. వివరాల్లోకి వెళితే గత దీపావళి పండుగ రోజున కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాక గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్యకు గురైన సంగతి తెలిసిందే.ఆ కుటుంబాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం వేరు వేరుగా ఆ కుటుంబాలను పరామర్శించి అప్పటికప్పుడు మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.ఆ తర్వాత మంత్రి సుభాష్ బాధితులను పరామర్శించి,ధైర్యం చెప్పారు. ఆ సమయంలో భర్తను కోల్పోయి ఎనిమిది నెలల చిన్నారితో ఉన్న బత్తుల శ్రీవల్లిను చూసి మంత్రి చలించి పోయారు. భర్తను కోల్పోయి ఉపాధి కరువైన అభాగ్య మహిళను, ఆ చిన్నారిని ఆదుకుంటానని మాట ఇచ్చారు మంత్రి సుభాష్.ఆ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చిన్నారి పవన్ కుమార్ భవిష్యత్తు కోసం రూ.50 వేల రూపాయలు చెక్ ను శనివారం శలపాక గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు,మాజీ సర్పంచ్ పోతురాజు భీమారావులకు అందజేశారు .సాటి మనిషిగా, మానవత్వంతో రూ.50 వేల చెక్కును మంత్రి సుభాష్ తన వ్యక్తిగత నిధుల నుంచి ఇచ్చి మరోసారి మానవత్వం చాటుకున్నారని పలువురు ప్రశంసించారు. మంత్రి సుభాష్ దా తృత్వం కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, ఇప్పటికే రామచంద్రపురం నియోజ వర్గంలో అనేకమంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు తన వ్యక్తిగత నిధులను హెచ్చించి ఆర్థిక సహాయం అందిస్తూ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు. మంత్రి సుభాష్ రాజకీయాల్లో రాకముందే గత 20 ఏళ్లుగా సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండి ఎంతో మందికి ఆర్థికంగా ఆదుకున్నారు. శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ ఎస్ ఏ ఎఫ్ ద్వారా నిరుపేదలను ఆదుకునేందుకు ఇటీవల మంత్రి సుభాష్ రూ.1 కోటి రూపాయల భూరి విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే.

## చెత్త పాలన చేసి జగన్‌రెడ్డి
# రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసాడు

### అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గత చెత్త పాలన గాడి లో పెట్టెందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేస్తుంటే జగన్ రెడ్డి విషం జల్లుతున్నారని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు అన్నారు. తన క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ లు పాల్గొన్నారు. 2019-24 మధ్య చేసిన పాపాలు ఫలితంమే నేడు పెంపుదల. ఆరు నెలల్లో విద్యుత్ చార్జీలు పై అందోళన చేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. మిగులు విద్యుత్ చంద్రబాబు అందిస్తే నీవు 1,09,000 కోట్లు భారం ఉంచావు. 32000 వేలకోట్లు చార్జీలు పెంచావు.. 49,500 కోట్లు అప్పులు చేసావు.. నీకు ఆత్మ పరిశీలన ఉందా. నీ అసత్యాలు ఎవరు నమ్మరు. స్వల్ప కలిక విద్యుత్ రెండు వేలకోట్లు అప్పు. చెత్త పాలన చేసావు.. అందుకే నిన్ను లెవెన్ రెడ్డి అంటున్నార ని అనందరావు మండి పడ్డారు 9618 కోట్లు విద్యుత్ సంస్థలకు నష్టం వాటిల్లింది. 1,29,300 కోట్లు నీ వల్ల నష్టం. దానిని సరిదిద్దితుంటే నీవు నక్క జిత్తుల వేషాలు వేస్తున్నావు జగన్ రెడ్డి అంటూ అనందరావు మండి పడ్డారు.

## ఎస్ యానాం బీచ్
# వాలీబాల్ పోటీలను ప్రారంభించిన మంత్రులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.అర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్ యానాం బీచ్ వాలీ బాల్ పోటీలను జ్యోతి ప్రజవలనం చేసి ప్రారంభించిన మంత్రులు నిమ్మల రామనాయుడు, వాసంశెట్టి సుభాష్.. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మెట్ల రమణ బాబు, చిక్కాల గణేష్, గంధం పల్లంరాజు, బొర్రా



చిట్టిబాబు తదితరులు.. గుజరాత్, వెస్ట్ బెంగాల్ మధ్య పోరు హోరా హోరిగా సాగింది.

# ఆర్.ఎమ్ బ్లూ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి కరాటేలో ప్రతిభ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల కాకినాడలో జరిగిన విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన మూడవ జాతీయ స్థాయి కరాటే పోటీలలో అమలాపురం హనుమాన్ ఎస్ పి.ఆర్.ఎమ్ బ్లూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. జూనియర్ కటాస్ విభాగంలో ఎ .నిఖిల్ స్వర్ణ పథక కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ దేశంశెట్టి సాయిబాబును



మరియు విజేతను హనుమాన్ ఎస్ పి.ఆర్. ఎమ్ బ్లూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధినేత సతీష్ సార్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రపంచ మహాసభలో ఆలమూరు
# తెలుగు యువ రచయిత

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కృష్ణాజిల్లా విజయవాడలో జరుగుతున్న ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో ఆలమూరు యువ రచయిత గొడవర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ మహాసభలకు అతిథిగా విచ్చేసిన తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి పార్ల మెంటు సభ్యులు, పార్లమెంటులో తెలుగులో ప్రమాణ స్వీకారం చేసిన తమిళనాడు ఎంపీ తమిళనాడులో తెలుగు భాష రక్షణ కోసం పాటు పడుతున్న భాషాయోధుడు, తమిళ అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి జయలలితతో తెలుగులో మాట్లాడించిన కె.గోపీనాథ్ ను కలసి తాను రచించిన "ఆలమూరోళ్ళ కథలు" పుస్తకాన్ని అందజేశారు.

# ఘనంగా ప్రహ్లాద స్వామి జన్మదిన వేడుకలు

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం కొమరగిరి పట్నం గ్రామంలో గల తోటల పండరి ప్రహ్లాద బాబా ఆశ్రమంలో స్వామి వారి 105 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ వగారింగజల్ కచేరి అద్భుతం గా నిర్వహించడం జరిగింది. తదుపరి






రోజు ఉదయం ప్రహ్లాద వ్రతములలో అనేక ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు. ఈరోజు ఉదయం జరిగిన అఖండ శంకరావంలో విజిలెన్స్ ఏస్పీ డాక్టర్ . కొండా నరసింహారావు దంపతులు శంకానాదంతో భక్తులను మంత్ర ముగ్దలను చేశారు. స్వామి వారి జయంతి వేడుకలలో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుండి విచ్చేశారు స్వామివారి ప్రహ్లాద వ్రతాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాత్రికుల సౌకర్యాల కల్పనకు కృషి



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఇబ్బందులు తలెత్త కుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎపి దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్య నారాయణ అన్నారు. శనివారం ఆయన వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకు న్నారు. ఆయనకు ఆలయ డిసి నల్లం చక్రధరరావు, ఆలయ అర్చకులు, సిబ్బంది. ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ డిసితో ఆయన సమీక్షిం చారు. శనివారం ఏ మేర భక్తులు వస్తారు వారికి ఏమీ సౌకర్యాలు కల్పిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూలైన్లో యాత్రికులకు ఇబ్బం దులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వద్ధులకు, వికలాంగులకు దర్శనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు..



## ఉదయించిన సూర్యుడు ఆనంద పరవశంలో రైతన్నలు

**- రైతన్న ఆనందానికి అవధులు లేవు - అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం**

**రాజమండ్రి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజువొమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలంలో గత రెండు మూడు రోజులుగా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు దెబ్బ తిన్న వరి రైతులు ఉదయించిన సూర్యుడుతో రైతన్నల ముఖంలో ఆనందం. వెలుగు చూసింది. రాజు మండలంలో గత రెండు రోజులుగా వర్షాలు తగ్గి ఎండాకాలంలో రైతాంగం ఆనందు వ్యక్తం అవుతుంది. ఖరీఫ్ వరి పంట పక్వానికి వచ్చి కోతలు మొదలైనప్పటి నుంచి ఏజెన్సీలో రైతులు మూడుసార్లు తుఫాను పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మండలంలో 6000 ఎకరాలలో సగం పంట పొలాల్లో కలాల్లోనే ఉండిపోయింది. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో రైతన్నలు ధాన్యాన్ని బస్తాల్లో పట్టి కొనుగోలు కేంద్రాలకు తరలించే పనిలో ఉన్నారు.



## వృద్ధులకు నిత్యావసర వస్తువుల పంపిణి

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా" కూనవరం మండలం, భీమవరం గ్రామంలో, కృష్ణార్జునఫౌండేషన్ అధ్యక్షుడు కాకునూరు కృష్ణార్జునరావు వృద్ధుల'కు బియ్యం మరియు సబ్బులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన వృద్ధులలో బండి ముత్యాలు అనే వృద్ధురాలు మాట్లాడుతూ మాకు ప్రతినెలా బియ్యం మరియు నిత్యవసర వస్తువులు కృష్ణార్జునరావు ఇస్తున్నారు. అలాగే ఒక వృద్ధులకే పరిమితం కాకుండా. ఎవరికి ఎటువంటి ఆపద కలిగిన ముందుగా స్పందించి నేనున్నాను అంటూ వారికి ఆర్థిక సహాయం చేస్తూ ఉంటారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా ఎన్నో చేయాలని మేమదరం ఆశీర్వదిస్తున్నా మని' అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి రిషిత్, నందకిషోర్ కరుణాకర్ మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.





## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు**
**- అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం**



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్:** రాజవొమ్మంగి మండ లం ఇటీవల కొయ్యూ రు గురుకుల పాఠశాల లో పదవ తరగతి చదువుతూ మృతి చెందిన మనోజ్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయమని అడిగితే గిరిజన సంఘం నాయకులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేయడం అప్రజా స్వామికమని అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోతా రామారావు, కిల్లో సురేంద్ర లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్ జీవన్ అలాగే మృతుని తండ్రి వంతల సత్యనారాయణని పోలీసులు ఈడ్చుకొని వెళ్లి జీపులో పడేసి పోలీస్ స్టేషన్లో అరెస్టు చేయడం చాలా బాధాకరమని, అరెస్ట్ చేసిన నాయకులకు,అలాగే మనోజ్ కుమార్ తండ్రిని వెంటనే విడుదల చేసి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించి కుటుంబానికి ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే గిరిజన ఆశ్రమ గురుకుల వసతి గృహాల్లో విద్యార్థుల మరణాలు ఇటీవల కాలంలో ఎక్కువైన నేపథ్యంలో మరణా లకు గల కారణాలు క్షేత్రస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో బాటు గిరిజన ప్రాంతాల్లో గిరిజన మరణాలు అరికట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఉద్యమం తీవ్రవవంతం చేస్తామని హెచ్చరించారు.

## 125 వారం సాయిప్రియ సేవా సమితి అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ ట్రేడర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 125 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11 గంటల నుంచి 1.30 గంటల మధ్య మొత్తం 800 మందికి అన్నదానం చేసారు. దీంతో అన్న దానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి ప్రధాన కార్యాలయం శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపును నిచ్చింది.

## ఇళ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి

**యు.కొత్తపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** సముద్రపు అలల తాకిడికి గృహాలు కోల్పోతున్న మత్స్యకారులకు ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అన్నారు. శుక్రవారం తీర ప్రాంత గ్రామాల్లో కోతకు గురవుతున్న మత్స్యకార గహాలను బేబిరాణితో కలిసి ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పాడ, అమీనాబాద్, కోనపాపపేట తదితర గ్రామాల్లో సముద్రపు కోతకు అనేకమంది మత్స్యకార గహాలు సముద్ర గర్భంలో కలిసిపోయాయని రోజురోజుకీ సముద్రం ముందుకు వచ్చి తీర ప్రాంత గ్రామాల్లో మత్స్యకారులకు తీరని నష్టం కలుగుతున్నా ప్రభుత్వం నివారణ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని తెలిపారు. వేట నిషేధ భృతిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నాయకులు గుర్రాల అప్పారెడ్డి, కె.నాగేశ్వరరావు, జి.వెంకట సుబ్బరెడ్డి, సిహెచ్.పద్మ, చీకట్ల సాంబశివకుమార్, చిన్ని, అంగర వాసు, పలువురు మత్స్యకారులు ఉన్నారు.

### అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టర్

## వంశీకి అభినందనల వెల్లువ

**- అభినందించిన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, డాక్టర్స్**
**- సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి.రామిరెడ్డి**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** డిసెంబర్ 16 నుంచి 20 వరకు ఢిల్లీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్‌లో తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి పోటీ చేసిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ గిరిజన క్రీడాకారుడు మోడెం వంశీ 66 కేజీల విభాగంలో బంగారు పతకాలతో పాటుగా స్ట్రాంగ్ మెన్ టైటిల్ని కూడా సొంతం చేసుకోవడం జరిగిందని భద్రాద్రి సిటీ స్టైల్ జిమ్ కోచ్ , భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి.రామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్క్వాట్స్ విభాగంలో 315 కేజీలు , బెంచ్ ప్రెస్ విభాగంలో 150 కేజీలు , డెడ్ లిఫ్ట్ విభాగంలో 252.5 కేజీల బరువెత్తి మూడు బంగారు పతకాలతో పాటుగా మొత్తంగా 717.5 కేజీల బరువును మోసి స్ట్రాంగ్ మెన్ టైటిల్ సొంతం చేసుకోవడంతో పాటుగా మొత్తంగా గోల్డ్ మెడల్ కూడా సాధించడం జరిగిందన్నారు. గిరిజన క్రీడాకారుడు మోడెం వంశీ గతంలో కూడా మాల్ట దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలు, సౌత్ ఆఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలో బంగారు పతకాలు సాధించినట్లు భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి.రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ గిరిజన క్రీడాకారుడు మోడెం వంశీని భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లోని సిటీ స్టైల్ జిమ్ నందు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, భద్రాచలం డాక్టర్లు అభినం దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మిమ్స్ ఆర్థోపెడిక్ డాక్టర్ గురుతేజ, డాక్టర్ భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీలు ప్రయాణిస్తున్న మినీ డిసిఎం బోల్తా

**- పది మందికి పైగా గాయాలు**



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో కోంద్రాజుపేట గ్రామ పంచాయితీ, పూసుగూడెం జంక్షన్ మలుపు దగ్గర కూలీల మిని డిసియం బోల్తా కొట్టింది. ఆ వ్యాన్లో సుమారు 35 మంది కూలీలు ఉన్నట్లుగా తెలుస్తుంది. అందులో 10 మందికి పైగా గాయలయ్యాయని స్థానికులు తెలియజేస్తూ,వారిని వేరే ఆటో సహాయంతో కోతులగుట్ట ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. వారంత చింతూరు మండలానికి చెందిన పేగ గ్రామ పంచాయితీ పేగ అల్లిగూడెం గ్రామాలకు చెందిన వారని తోటి కూలీలు తెలియజేసారు.వీరంత వలస రైతు అయిన కంటిపూడి సాంబయ్య అనే రైతు దగ్గరకు కూలీల పనులు చేసీ వెళుతుండంగా ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వారిలో ఎక్కువగా మంది చిన్న పిల్లలు 13 నుంచి 20 సంవత్సరం వారే ఉన్నారు.వలస రైతులు ఏజెన్సీ ప్రాంతంలో చోరబడి ఆదివాసులను పావుగా వాడుకుంటూ చాలి చాలని కూలి ఇస్తూ ఆదివాసీ చట్టలకు విరుద్ధంగా పనిచేయిస్తునారు. అలాగే ఇష్టం రాజ్యంగా పిల్లలను సైతం తీసుకు వచ్చి చదువుకునే వయస్సులో ఉన్న చిన్నారులను వెట్టి చాకిరి చేయిస్తున్నారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి ఒక్కొక్క ఆటోలో స్థాయికి మించి 20 నుండి 30 మందిని ఎలా ఎక్కిస్తారని, చిన్నపిల్లలను కూలీలకు తీసుకొస్తున్న రైతులపై ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో గతంలో కూడా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ రైతులపై,ఆటోలపై,ఎటువంటి చర్యలు తీసుకుపోవడమే కాకా చూసి చూడనట్టుగా వదిలేయడంలో ఆంతర్యం ఏంటని, ప్రతి సంవత్సరం ఒకటి, ఒండు సార్లు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి ప్రాణాలు పోతూనే ఉన్నాయి కానీ ఏం లాభం అధికారులు చేస్తూనే ఉన్నారు. ఏం ప్రయోజనం ఇకనైనా పీసా కమిటీల ద్వారా తీర్మానులు చేసి వలస రైతులను ఇక్కడికి రానీయకుండా కట్టడి చేసి ఆదివాసి రైతులతో వ్యవసాయం సాగించేటట్లు చేయాలని ఆదివాసి సంఘాలు నాయకులు ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నారు.

### మతోన్మాద రాజకీయాలకు

## అతీతంగా పోరాడాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు**



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్ళరేవు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహించారు. టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడుతూ మతోన్మాదంతో దేశ రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. మతోన్మాద రాజకీయాలకు అతీతంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జన చైతన్యమండలి, దళిత ప్రజా సంఘాల నాయకులు ఈ సదస్సులో మతోన్మాదాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా రాజకీయాలకు అతీతంగా అందరం ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

### వాలంటీర్ల పెండింగ్ బకాయిలు చెల్లించాలి..

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లో ఉన్న వాలంటరీ సమస్యలు పరిష్కరించాలని మూడవరోజు రిలే నిరాహార దీక్షని వి.ఆర్. పురం ఎంపీపీ కారం లక్ష్మి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి సంతోష్ కుమార్



ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వార్డ్ వాలంటరీ ఉపాధిని కాపాడుకోవాలి. గత ఏడు నెలలుగా బకాయి ఉన్న వేతనాలు చెల్లించి వాలంటరీ కుటుంబాలను ఆదుకోవాలి. బలవంతంగా రాజీనామాలు చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. గత ప్రభుత్వంలో వాలంటీర్స్‌కు ప్రశంసాలు అవార్డులు రివార్డులు తప్ప కనీస వేతనం. పని గంటలు. పని భద్రతలు విధివిధానాలు లేకుండా సాకిరి చేయించింది. సచివాలయ ఉద్యోగాలుగా గుర్తించాలని కనీస వేతనం చెల్లించాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వాన్ని కోరిన పట్టించుకోలేదుఅని అన్నారు. వాలంటరీల రిలే నిరాహార దీక్షకి కూనవరం మండలం పెద్దార్కుర్ సర్పంచ్ మడక నాగమణి మద్దతు తెలిపి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటరీ చేస్తున్న పోరాటానికి ప్రజాప్రతినిధులుగా మేం కూడా మీకు ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ . సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పోడియం లక్ష్మణ్. సిఐటియూ మండల కమిటీ సభ్యులు బీరబోయిన దిలీప్. గ్రామ వార్డ్ వాలంటరీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పొడియం జానీ. నాలుగు మండలాల మండల అధ్యక్షులు కార్యదర్శులు. మహేష్. రామ్ రెడ్డి. ప్రసాద్. దుర్గారావు. కుమార్. నాగరాజ్. జనార్దన్ రెడ్డి. పద్మావతి. శాంతి. కుమారి. లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు

## దాతృత్వం చాటుకున్న ఆయుర్వేద వైద్యులు డా.జమాల్ ఖాన్

**- అంత్యక్రియల కోసం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేత**




**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని చోడవరం గ్రామ పంచాయితీ మద్దెలగూడెం గ్రామానికి చెందిన సొందె చిలకమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందగా, ఆమెది నిరుపేద కుటుంబమని సవలం ముత్తులు, శ్రీధర వీరస్వామి, కణితి మధు, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా.జమాల్ ఖాన్ కు తెలియజేయగా స్పందించిన డాక్టర్ జమాల్ ఖాన్ మానవతా దృక్పథంతో చిలకమ్మ అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా ఆమె కుటుంబ సభ్యులకు శనివారం అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎటపాక ఎస్టీ సెల్ అధ్యక్షుడు కణితి మధు, సోంది చలపతి, ఉయిక రాంప్రసాద్, చిట్లూరి రత్నాకర్, గ్రామస్తులు, జేకేసిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా బడి ఆటో



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థులను బడికి చేర్చే ఆటోల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల ఆత్యాస తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రధాన పట్టణాల్లో ఉదయం 9 గంటల లోపు సాయంత్రం 4 గంటల తర్వాత నగర వీధుల్లో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒకొక్క ఆటోలో కనీసం 10 నుంచి 14 మంది విద్యార్థులను ఎక్కిస్తున్నారు. మధ్యతరగతి, సాధారణ ప్రజలు తమ చిన్నారులను బడికి తీసుకుని వెళ్లే సమయం లేక ఆటోలు లేదా స్కూలు బస్సుల ద్వారా తమ చిన్నారులను స్కూళ్లకు పంపించడం పరిపాటి. యాజమాన్యాలు, రవాణా శాఖ అధికారుల పర్యవేక్షణ ఉండటంతో స్కూలు బస్సులను ప్రతి ఏటా వాహనాల తనిఖీలు, ఎన్ఒసి సర్టిఫికెట్లు జారీ చేసిన అనంతరమే విద్యార్థుల ప్రయాణాలకు వినియోగిస్తున్నారు.

## జనవరి 3న ఓఎన్జీసి పరిహారం

**స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రాష్ట్రమంత్రి**

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని కోరింగ గ్రామంలో మత్స్యకారులకు ఓఎన్జిసి నష్టపరిహారం సభ ఈనెల 28న జరగవలసిన సభను వాయిదా వేసి జనవరి 3న సభను నిర్వహించడం జరుగుతుందని ముమ్మిడివరం శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాట్ల సుబ్బరాజు అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంతాప దినాలు ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపధ్యంలో మత్స్యకారులకు అందించే నష్టపరిహారం సభను జనవరి మూడవ తారీఖున ఇదే ప్రాంగణంలో కోరింగ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే సుబ్బరాజు ప్రకటనలో తెలిపారు. జనవరి 3న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మత్స్యకారులను కోరారు. అనంతరం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ అకాల మృతికి కోరింగలో దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో పలువురు కొద్ది నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, గుత్తుల సాయి, దాట్ల పృథ్వీరాజ్, శెట్టిబలిజ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగ సూర్యనారాయణ, ధూళిపూడి వెంకటరమణ, పిల్లి సత్తిబాబు, కట్టా త్రిమూర్తులు, నడింపల్లి వినోద్, నా గిరి నాగేశ్వరరావు, వాడ్రేవు వీరబాబు, పెసింగి ఈశ్వరరావు, పొన్నమండ రామలక్ష్మి, వైదాడి శ్రీనివాసరావు, మల్లాడి వరదరాజు, పినుపోతు సోమరాజు పాల్గొన్నారు.





## 8,29వ వార్డు వైసీపీ వార్డ్ ఇంచార్జ్ ల నియామకం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక 8,29వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలుగా చల్లా వెంకట సత్య పద్మజ, సేపేని మునీశ్వర్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ పార్లమెంట్ సభ్యులు, అధ్యక్షులు మార్గాని భరత్ రామ్ ఆదేశాల మేరకు శనివారం పార్టీ సిటీ కార్యా లయం ఉత్తర్వులు జారీ చేసింది.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కొమరా దుర్గారావు



**మాచర్ల విశ్వం వాయిస్ న్యూస్:** మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమెరా దుర్గారావు ఆధ్వర్యంలో పట్టణంలోని 10 వ వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం జరిగింది. సభ్యత్వ నమోదు ఆవశ్యకత గురించి వార్డు ప్రజలకు దుర్గారావు తెలియజేశారు. వార్డు ప్రజలు టిడిపి కార్యకర్తలు తమ సభ్యత్వ నమోదును చేసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందని స్పష్టం చేశారు. వంద రూపాయలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా ఆరోగ్య భీమా సౌకర్యం ఇలా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం కొద్దిరోజుల్లో ముగుస్తున్నదని ప్రతి ఒక్కరూ త్వరగా తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోమెరా సాంబశివరావు, పీట్ల రామంజి, ఉప్పుతోళ్ల చెన్నకేశవరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## మామిడి తెగుళ్లపై చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు : రిని





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మామిడిలో ప్రస్తుతం చిగురు మీద కాక, ముదురు కొమ్మల మీదనుంచే పూత వస్తుందని పూతనుండి పక్వానికి రావడానికి నాలుగు నుంచి ఐదు మాసాల సమయంలో అదే పనిగా మందులు కొట్టడం మంచిది కాదని ఉద్యానశాఖ అధికారిణి రిని తెలిపారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో మామిడి తోటలను సందర్శించి ప్రస్తుతం మామిడి తోటలు అక్కడక్కడా పచ్చిపూతదశలో ఉన్నాయని రైతులందరూ ఉద్యానశాఖ అధికారులు ఇచ్చే సూచనలను పాటించి చీడ పీడలను నివారించుకోవాలన్నారు. మామిడి తోటలు పూమొగ్గ దశలో ఉన్నట్లయితే తేనె మంచు పురుగులు, పక్షికన్ను తెగులు,బూడిద తెగుళ్లు సోకుతున్నాయని వాటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి లీ, క్లోరోథలోనిల్ 2 మి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మామిడితోట పచ్చిపూత దశలో వున్నట్లయితే తేనె మంచు పురుగు, బూడిద తెగులు సోకిందని దాని నివారణకు థయామిథాక్సమ్ 0.3 గ్రా, లేదా బుప్రోఫెజిన్ 1.5 మి.లీ, హెక్సాకోనజూల్ 2 మి.లీ లేదా కార్బండజిమ్స్, మాంకోజెబ్ కలిపి 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం తోటకు నీరు అందించడం నిలిపి వేయాలని,తోటలను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె అన్నారు. మండలంలోని గాదరాడ, బూరుగుపూడి,నర్సాపురం మామిడి తోటలను సందర్శించి రైతులకు మామిడి తోటలో తెగుళ్ళపై పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఘన నివాళి

- క్లిష్ట పరిస్థితుల్లో భారతదేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దారు
- డాక్టర్ టి.కే విశ్వేశ్వరరెడ్డి, మార్టిన్ లూథర్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం ఉదయం స్థానిక కోరుకొండ రోడ్డు రాజా థియేటర్ దగ్గర గల మున్సిపల్ కాలనీ గ్రౌండ్ మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.టీ.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించడం జరిగింది. ముందుగా భారత మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రప టానికి తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ని పార్టీలకు అతీతంగా అందరూ ఆయన్ని అభినందిస్తారని, ఒక ఆర్థికవేత్తగా ఉంటూ దేశానికి ఎనలేని సేవలు చేశారని, ఆయన హయాంలో సేల్స్ టాక్స్ స్థానంలో వ్యాట్ టాక్స్ ప్రవేశపెట్టారని, గ్రామీణ ప్రాంత పేద ప్రజలను ఆదుకోవడంలో ప్రపంచంలోనే అతి పెద్దదైన పథకం పనికి ఆహార పథకం ప్రారంభించారని, నేటి మానవ జీవితంలో అత్యంత ప్రాముఖ్యత పోషిస్తున్న ఆధార్ కార్డును ఈయన హయాంలోనే ప్రవేశపెట్టారని, అటువంటి ఆయన్ను భారతదేశం కోల్పోవడం గొప్ప లోటు అని తెలిపారు. పి.సి.సి. ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దారని, అలాగే వారు ప్రధానమంత్రిగా 2004 నుండి 2014 వరకు పది సంవత్సరాలు బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఈ సంతాప సభలో మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోత శారద,కాంగ్రెస్ నాయకులు బెజవాడ రంగారావు,అబ్దుల్లా షరీఫ్,డాక్టర్ వడియార్,పట్నాల శ్రీనివాసరావు,కిషోర్ కుమార్ జైన్,ఎండి. మొహిద్దిన్,డాక్టర్ దేవత సుధాకర్,బి.చంద్రరావు, జాలా నటరాజ్,సి.హెచ్. వెంకటేశ్వరరావు, తదితరులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్







**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వెదుళ్ళపల్లి జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల లో మండలం స్థాయి సైన్స్ ఫెయిర్ జరిగింది. ఏడు ఉన్నత పాఠశాల ల నుండి వ్యక్తిగత, గ్రూప్, టీచర్ కేటగిరీ లలో జరిగిన పోటీలు లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం కు అతిథులు గా బొబ్బిలంక ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కోలా సత్య నారాయణ, మిర్తిపాడు ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు త్రినాద్ రావు పాల్గొని, తగిన సూచనలు అందించారు. వ్యాఖ్యతగా కె. సతీష్ బాబు వ్యవహరించగా మోహన్ రావు, ఝాన్సీ, సతీష్ గార్లు జడ్జి లుగా వ్యవహారించారు. ఈ పోటీలలో టీచర్ కేటగిరీ లో జి. శేఖర్ (రఘుదేవపురం), వ్యక్తిగత విభాగంలో గీతా సాయి ప్రభ (రఘుదేవపురం), గ్రూప్ స్టూడెంట్స్ విభాగంలో ప్రసాద్, మూర్తి (బొబ్బిలంక) లు గెలుపొందారు. ఈ కార్యక్రమం లో జీవీ వి. సత్య నారాయణ, ఆదేపల్లి సత్యనారాయణ, మోహన్, పోసియ్య, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్ జారీ ప్రక్రియను కొనసాగించాలి

- సంపద సృష్టిలో భాగంగా దివ్యాంగులు కడుపు కొట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు



**అత్తిలి, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఫించన్ల వెరిఫికేషన్ పేరుతో అనేక సాకులు చూపించి దివ్యాంగుల ఫించన్లు ఏరి వేసేందుకు కుట్ర చేస్తుందని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్ పేర్కొన్నారు.సంపద సృష్టిలో భాగంగా దివ్యాంగులు కడుపు కొట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. జనవరి నెల నుండి మే నెల వరకు ఫించన్లు లబ్దిదారుల వెరిఫికేషన్ నెపంతో సదరం సర్టిఫికెట్ జారీ నిలుపుదల చేయనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించడం దారుణం అని అన్నారు.సదరం సర్టిఫికెట్ జారీ నిలుపుదల వల్ల దివ్యాంగులు తీవ్ర ఇబ్బందుల్లో పడతారని, ఐదు నెలల పాటు సదరం సర్టిఫికెట్ జారీ నిలుపుదల చేసి, అసలు మళ్ళీ ఎప్పటికీ పునరుద్ధరిస్తారోనని, తిరిగి పునః ప్రారంభం చేసిన తర్వాత నూతన సర్టిఫికెట్లు, ఫించన్లు మంజూరు ఎప్పటికీ జారీ చేస్తారోనని దివ్యాంగులు తీవ్రమైన నసిక ఆందోళనకు గురౌతున్నారు అని సుజన్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెల ప్రభుత్వ అధికారులే ఇంటింటికీ వెళ్ళి బయోమెట్రిక్ తీసుకుని లబ్దిదారులకు ఫించన్లు అందిస్తున్నారని, ఫించన్లు లబ్దిదారుల యొక్క స్థితిగతులు ఏంటో ఆయా అధికారులు నుండి స్పష్టమైన సమాచారం సేకరిస్తే కేవలం రోజుల వ్యవధిలోనే వెరిఫికేషన్ పూర్తి చేసే అవకాశం ఉందని ప్రభుత్వానికి సూచించారు.అంతేగాని వెరిఫికేషన్ ప్రక్రియ కోసం నెలలు తరబడి కాలయాపన చేయడం, సదరం సర్టిఫికెట్ జారీ నిలుపుదల చేయడం వంటి చర్యలు చేపట్టడం అంటే దాదాపుగా నూతన ఫించన్లు మంజూరు చేయడాన్ని నిలుపుదల చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగుల పై కక్ష సాధింపు చర్యలుకు పాల్పడితే ఊపేక్షించబోమని సుజన్ కుమార్ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫించన్లు పెంచామని ప్రచారం చేసుకున్నారని, ఇప్పుడు నెమ్మదిగా ఫించన్లు పూర్తిగా తొలిగించి దివ్యాంగులను వేధించే క్రూరమైన చర్యలకు ప్రభుత్వం తెరలేపుతుందని అన్నారు. సాంకేతిక పరమైన కారణాలు చూపించి అర్హులైన దివ్యాంగుల ఫించన్లు తొలగిస్తే, వాటిని తిరిగి పునరుద్ధరించుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరగడం దివ్యాంగులకు సాధ్యపడదని, అందువల్ల ఏదైనా సాంకేతిక లోపం ఏర్పడితే,ఆ లోపాన్ని లబ్దిదారుల ఇంటి వద్దే సరిచేసి దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వం నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో బూటకపు హామీలు, తప్పుడు ప్రచారాలు చేసి ఓట్లు వేయించుకుని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఇప్పుడు ప్రజల్ని దారుణంగా మోసం చేయడమే గాక అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.ఇప్పటికే విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్య ప్రజలు పై పెనుభారం మోపిందని, ఫీజు బకాయిలు చెల్లించకుండా విద్యార్థులు భవిష్యత్తును అంధకారంలోకి పెడుతుందని, ఇలా అన్ని వర్గాల ప్రజలుతో కూటమి ప్రభుత్వం చెలగాటాలు ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఒకటవ మండల బీజేపీ అధ్యక్షురాలిగా తుమ్మగుంట రమణమ్మ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బీజేపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాజమండ్రి ఒకటవ మండలం బీజేపీ అధ్యక్షురాలిగా స్థానిక రెండవ డివిజన్ కు చెందిన తుమ్మగుంట రమణమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల లో ఉన్న బీజేపీ బూత్ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యుల ఏకాభి ప్రాయంతో మండల రిటర్నింగ్ అధికారి పేరిచెర్ల సూర్య ప్రభావతి సమక్షంలో ఒకటవ మండల అధ్యక్షురాలిగా తుమ్మగుంట రమణమ్మ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమంలో మండలం పూర్వ అధ్యక్షులు బండి సత్యప్రసాద్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ , జిల్లా కోశాధికారి కొంతం కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఒకటవ మండలం అధ్యక్షురాలు తుమ్మగుంట రమణమ్మ మాట్లాడుతూ బీజేపీ రాజమండ్రి అసెంబ్లీ ఒకటవ మండల అధ్యక్షురాలు గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న బీజేపీ నాయకులకు, కార్యకర్తల ధన్యవాదాలు తెలియజేస్తూ.. మండలం అధ్యక్షురాలు పదవిని పదవి గా కాకుండా బాధ్యత గా భావిస్తూ బీజేపీ అభ్యున్నతికి నిబద్ధతతో పనిచేస్తూ, మండలంలో ప్రజా సమస్యలపై దృష్టి సారించి, ప్రతి ఒక్కరిని బీజేపీ కి ఆకర్షితులను చేస్తూ, పార్టీ అభివృద్ధి కి పాటు పెడతానని, త్వరలోనే పూర్తి స్థాయిలో మండల కమిటీ నిర్మాణం జరుగుతుంది తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తూతిక బాల సుబ్రహ్మణ్యం, అర్ధాల కుమార్ బాబు,సుంకవల్లి రాం బాబు, పిచ్చిక నాగేశ్వరరావు, కాలెపు మురళీధర్, కొమ్మన ప్రసాద్, జె.వి రమణ,పుష్ప కుమారి, మావూరి సత్తిబాబు, మావూరి సత్య నారాయణ, తణుకు రామారావు,బెల్లం జయలక్ష్మి, కడజాల పద్మ, కుమిలి శ్రీదేవి,పిచ్చుక వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలు తిరగకుండానే జనాల జేబులకు చిల్లు పెట్టిన కూటమి ప్రభుత్వం

- పెరిగిన విద్యుత్ చార్జిలపై వైసీపీ శ్రేణుల నిరసన
- నిడదవోలులో భారీ బైక్ ర్యాలీ
- బైక్ నడుపుతూ ర్యాలీగా విద్యుత్ కార్యాలయానికి చేరిన డాక్టర్ గూడూరి
- దద్దరిల్లిన విద్యుత్ కార్యాలయం
- వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కార్యాలయం వద్ద మన్మోహన్ మృతికి వైయస్సార్సీపి శ్రేణుల సంతాపం





**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** ఆరు నెలలు తిరగకుండానే పెంచిన విద్యుత్ ఛార్జిలతో జనాల జేబులకు కూటమి ప్రభుత్వం చిల్లులు పెట్టిందని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశం మేరకు నిడదవోలులో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి జి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున జరిగిన ఆందోళన కార్యక్రమానికి పార్లమెంట్ రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిడదవోలులోని వైఎస్ఆర్సిపి నిడదవోలు నియోజకవర్గం కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీగా స్థానిక చాగల్లు రోడ్ లో ఉన్న విద్యుత్ కార్యాలయానికి చేరుకున్నారు. బైక్ ర్యాలీ ముందు వరుసలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ బైక్ నడపగా నిడదవోలు మండల పార్టీ అధ్యక్షులు పల్లయ్య వైఎస్ఆర్సిపి జెండాను పట్టుకుని నినాదాలు చేస్తూ విద్యుత్ కార్యాలయానికి చేరుకున్నారు. విద్యుత్ కార్యాలయం వద్ద కొద్దిసేపు నినాదాలు అనంతరం ట్రాన్స్కో డి ఈ కార్యాలయంలో విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ తక్షణం పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసం హరిం చుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించారు. అనంతరం డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ అలవికాని హామీలతో అధికారం చేజిక్కిం చుకున్న కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంపుతో ప్రజల నడ్డి విరుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు బుద్ధి చెప్పక ముందే ప్రస్తుత పాలకులు బుద్ధి తెచ్చుకుని ప్రజాహిత పాలన చేయాలని హితవు పలికారు. తమ జగనన్న ప్రభుత్వ హయాంలో విద్యుత్తు మేళ్లు ఆదర్శ వంతంగా చేయడం జరిగిందని వివరించారు. ఆరు నెలలు తిరగకుండానే జనం జేబులు చిల్లులు పడేలా కరెంటు చార్జీల వాత పెట్టిన కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారన్నారు. 15485.30 కోట్లు ప్రజలపై అదనపు భారం మోపారని, తక్షణం పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అబద్దాలు చెప్పడం, మాయ చేయడం సీనియర్ సిఎంకు తగదు అన్నారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేసారని, కరెంటు చార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చి, సంపద సృష్టిస్తానని చెప్పి బుటకపు మాటలతో ప్రజలను నమ్మించాలన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోకపోతే వైఎస్ఆర్సిపి పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రజల నడ్డి విరిచేలా కరెంటు బాదుడు వీరబాదుడు తగదని ఆందోళన వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లయ్య తదితరులు మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమానికి ముందు నిడదవోలులోని వైఎస్ఆర్సిపి నియో జకవర్గ కార్యాలయం వద్ద మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి డాక్టర్ గూడూరి శ్రీనివాస్,పార్టీ శ్రేణులు,నాయకులు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం వ్యక్తం చేశారు.

## మధురపూడి విమానాశ్రయంలో నాదెండ్లకు ఘనస్వాగతం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీ పీఏసీ అధ్యక్షులు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ కు మధురపూడి విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. శనివారం ఉదయం నాదెండ్ల మనోహర్ ఇటీవల జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు పొంది వివిధ ప్రమాదాల్లో అసువులు బాసిన మృతుల కుటుంబాలకు భీమా చెక్కులు అందజేయడానికి మధురపూడి విమానాశ్రయానికి రాగా రాజానగర శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు గజమాలవేసి ఘనంగా సత్కరించి,ఘన స్వాగతం పలికారు. జనసేన పార్టీ నాయకులు మనోహర్ కు ఘన స్వాగతం పలుకుతూ ఎడ్ల బండి ఆకృతిలో ఉన్న జ్ఞాపికను తోట నవీన్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకశాఖ మాత్యులు కందుల దుర్గేష్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్, తోట నవీన్ కుమార్, నీరుకొండ వీరన్న చౌదరి, అద్దాల శ్రీను, బదిరెడ్డి దొర, డాక్టర్ అడపా శ్రీనివాస్, పలువురు జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## నవంబర్లో శ్రీవారి హుండీకి రూ.111.3 కోట్లు

**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :**
నవంబర్ నెలలో తిరుమల శ్రీవారిని 20.35 లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. అదే సమయంలో హుండీ కానుకలు రూ. 111.3కోట్లు వచ్చినట్లు వెల్లడించారు. 7.31 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించినట్లు చెప్పారు. నెల రోజుల్లో 97.01 లక్షల లడ్డూలు విక్రయించగా 19.74 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్లు పేర్కొన్నారు.

## ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్ :**
పెదపూడి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన కాశీరాజు ఇటీవల మరణించారు.
వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. వీరి వెంట వైఎస్ఆర్సీపీ గ్రామ మాజీ కన్వీనర్ వెంకటరమణ, అచ్చాడ నాగేశ్వరరావు, కొల్లాబత్తుల అప్పారావు, లాజర్, పిల్లి అప్పారావు, కాశి చిన్నిబాబు, మరియు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పుస్తక పఠనంతో మెదడుకు పదును






**- డిస్ట్రిక్ట్ లియో చైర్మన్ 320ఏ లయన్ మోహన్ దాస్**


**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:**
పుస్తక పఠనంతో మెదడుకు పదును పెరుగుతుందని డిస్ట్రిక్ట్ లియో చైర్మన్ 320ఏ లయన్ మోహన్ దాస్ అన్నారు. నవ భారత లయన్స్ క్లబ్, చొక్కాపు వెంకటరమణ, డా.హిప్నో పద్మా కమలాకర్ ఆధ్వర్యంలో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ బొంబాయి విజయ భారతి వేదిక మీద ప్రభుత్వ వసతిగృహంలో నివసిస్తున్న ప్రత్యేక అవసరాలున్న బాల బాలికలు దేశ భక్తి పాటలు, డ్యాన్స్ లతో అలరించారు. చక్కగా ప్రదర్శించిన బాల కళాకారులుకు లయన్ మోహన్ దాస్, లయన్ డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి, చొక్కాపు వెంకటరమణ, డా.రమేష్ కుమార్ ,జి.కృష్ణ వేణి,శాతరావు, శ్యామల,డా.హిప్నో పద్మా కమలాకర్ బహుమతులు, పుస్తకాలు, కేకులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం జీవితంలో అత్యంత ప్రభావవంతమైన అలవాటుగా నిలుస్తుందన్నారు. ఇది కేవలం కాలక్షేపమే కాకుండా శక్తివంతమైన సాధనంగా పనిచేస్తుందని చెప్పారు. పుస్తక పఠనంతో మనం పొందే ప్రయోజనాలు అన్నిటి కంటే విలువైనవన్నారు. ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు పుస్తకాలు చదవాలని సూచించారు. మొదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. జి.మహేంద్రకుమార్ రెడ్డి మాట్లాడుతూ పఠనంతో ఆలోచనాశక్తి పెరుగు తుందన్నారు. చదవడం ద్వారా పిల్లల్లో సృజనాత్మక ఆలోచనల తీరులు విస్తరిస్తాయని చెప్పారు. కథలు, కవితలు, పరిశోధనల చదివితే మెదడుకు కొత్త ఆలోచనల వస్తాయన్నారు. మంచి పుస్తకం మనసుకు తృప్తినిచ్చి మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. విశ్లేషణాత్మక ఆలోచనా విధానం అభివృద్ధి చెందుతుందన్నారు. స్టాల్ నెం.245 లో బుక్ లవర్స్ అడిగిన ప్రశ్నలకు చక్కని అవగాహన కల్పించారు. చొక్కాపు మాట్లాడుతూ మేధస్సు మెరుగుపడుతుందన్నారు. ఇది జ్ఞాపకశక్తి మెరుగు పరచడంతో పాటు, నిర్ణయాలు తీసుకోవడంలో స్పష్టతను పెంచు తుందన్నారు. డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ పుస్తకం ఎంత అద్భుతంగా కనిపించినా, అందులో అక్షరాలు లేకపోతే అది కేవలం అలంకారమే అవుతుందన్నారు. మనిషి ఎంత అందంగా ఉన్నా, మేధస్సు లో జ్ఞానం లేకపోతే జీవితంలో విలువను సంతరించు కోలేదన్నారు. పుస్తకాలు చదవడం మన ఆలోచనలను విశాలంగా మార్చి, మనిషిని నిజమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. పుస్తకాలను ప్రేమించండి, చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఒక నిమిషం పాటు ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ కి శ్రద్ధాంజలి ఘటించారు.

# అద్దెలు చెల్లించలేక వృద్ధాశ్రమం నిర్వహణ భారంగా మారింది

**- వృద్ధాశ్రమానికి దయవుంచి స్థలం కేటాయించండి మహాప్రభో**









**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**
శాశ్వతమైన స్థలం లేక వృద్ధులు అనేక అవస్థలు పడుతున్నారని మానవీయ ఐక్య సేవా అసోసియేషన్ వృద్ధా శ్రమ నిర్వాహకులు తానేటి శ్రీనివాస్ పేర్కొ న్నారు. శనివారం ఉదయం రాజమ హేంద్ర వరం రూరల్ నియోజ కవర్గం నామవరం వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ మానవీయ ఐక్య సేవా అసోసియేషన్ వృదా ్ధశ్రమం లో వృద్ధుల తో పాటు వికలాంగులు సుమారు 50 మంది వరకు ఉన్నారని తెలి పారు. 3 సంవ త్సరాల క్రితం ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమం అద్దె భవనంలో నిర్వహిస్తు న్నామని తెలిపారు. వృద్ధాశ్ర మానికి శాశ్వతమైన స్థలం లేక పోవడంతో అద్దెలు చెల్లించలేక వృద్ధా శ్రమం నిర్వహణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాశ్రమానికి స్థలం కేటా యించాలని కోరుతూ అధికారులను రాజ కీయ నాయ కులను కలిసినప్పటికీ ప్రయో జనం శూన్య మని అన్నారు. దయతో అధి కారులు రాజ కీయ నాయకులు వృద్ధా శ్రమంలో వృద్ధులు పడుతున్న అవస్థలు పరి శీలించి శాశ్వతమైన స్థలం కేటాయించాలని వేడుకున్నారు.

# రైతు పండించిన ప్రతి ధాన్యంగింజని కొంటాం: నాదెండ్ల



**- రెండులక్షల 47వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం**
**- రైతులకు ఖాతాల్లో ఆరువేల కోట్ల జమ**

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రైతులు శ్రమొచ్చి పండించిన ప్రతి ధాన్యపుగింజని కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన చెందొద్దని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ రైతులకు భరోసా ఇచ్చారు. శనివారం రాత్రి జంబుపట్నం గ్రామంలో రైతులు ఆరుబయట ఎండపోసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులు ఆందోళన చెందొద్దని ప్రతి గింజను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొద్దిసేపు రైతులతో ముచ్చటించి వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రెండువేల 47వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిందని, ధాన్యాన్ని సేకరించిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో సుమారు ఆరు వేల కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం ఒకటి,రెండు రోజుల్లో కొనుగోలు చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు వ్యవసాయాన్ని సంతోషంగా చేయాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి రైతులు జీవితాల్లో వెలుగులు నింపే విధంగా రైతులకు అనేక రాయితీలు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మిల్లర్లు తమ టార్గెట్ పూర్తయిందని చెప్పి కొనుగోలు చేయడం లేదని, సేకరించిన ధాన్యానికి కూటమి ప్రభుత్వం 24 గంటల్లో నగదు జమచేస్తుందని కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తిగా ఉన్నామని రైతులు నాదెండ్ల మనోహర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్, తోట నవీన్ కుమార్, అడ్డాల శ్రీను, డాక్టర్ అడపా శ్రీనివాస్, బదిరెడ్డి దొర, ఏడిపి మల్లికార్జునరావు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 19న క్వారీగోతుల నీటిలో మళ్ళీ నిరసన దీక్ష

**- ఈసారి నీరన్నా తోడాలి-నా ప్రాణాలైనా పోవాలి**
**- 19వతేదీ లోపు కార్యాచరణ మొదలవ్వాలి : బర్రే కొండబాబు అల్టిమేటం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రమాదకరంగా మారి మనుషులు ప్రాణాలు తీస్తున్న క్వారీ గోతుల సమస్యకు పరిష్కారం చూపించక పోతే జనవరి 19న క్వారీ గోతుల నీటి మధ్యలో మళ్ళీ దీక్ష చేపడతానని,"ఈసారి నీరన్నా తోడాలి..నా ప్రాణాలైనా పోవాలి"అని రాజమండ్రి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు అల్టిమేటం ఇచ్చారు. 19 వ తేదీ లోపు సమస్య పరిష్కారానికి కార్యాచరణ మొదలవ్వాలని స్పష్టం చేశారు. క్వారీ గోతుల సమస్య పై శనివారం సాయంత్రం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గే తొలుత క్వారీ యజమానుల తోను,అనంతరం,బర్రే కొండబాబు బృందంతోను విడివిడిగా సమావేశమై చర్చలు జరిపారు. అనంతరం బర్రే కొండబాబు మీడియాతో మాట్లాడుతూ అధికారులతో ఇలాంటి సమావేశాలు జరిగినప్పుడు క్వారీ యజమానులు గోతులు పూడ్చేందుకు సానుకూలంగా మాట్లాడుతున్నారు. కాని తర్వాత ఆ ఊసెత్తడం లేదని మండి పడ్డారు. ఇలా ఎన్నోసార్లు జరిగిందన్నారు. ఈ సమస్యపై యజమానులు, సంబంధిత అధికారులతో తన పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. 45 వ వార్డులో క్వారీ గోతుల నీటిని తోడేందుకు రూ. 85లక్షలతో పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారని, అదేవిధంగా సింహాచలనగర్, సుబ్బారావు నగర్, సున్నంబట్టి లేఅవుట్ రోడ్డులోని క్వారీ గోతుల్లో నీటిని తోడించేందుకు తక్షణం పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి నగరపాలక సంస్థ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాను గత కొంతకాలంగా అధికారుల చుట్టూ తిరుగుతూ ఉండగానే ఆ గోతుల్లోపడి మరో ఐదు శవాలు తేలాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంకా ఎంతమంది ప్రాణాలు కోల్పోవాలని కొండబాబు ప్రశ్నించారు. 3రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కూడా దీనికి బాధ్యత తీసుకోవాలని కోరారు. అలాగే సున్నం బట్టి లే అవుట్ రోడ్డు వంద అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు...అక్కడ క్వారీ యజమానులు క్వారీ తవ్వడం వల్ల రోడ్డు రెండు అడుగులు మాత్రమే మిగిలింది. ఆ రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టి సారించి రోడ్డు వేయాలని కోరారు. ఈ సమస్యకు కొత్త సంవత్సరం జనవరి 19 వ తేదీ లోగా ఒక పరిష్కారం చూపించక పోతే 19 వ తేదీన తాను క్వారీ గోతుల నీటి మధ్యలో దీక్ష చేపట్టడం ఖాయమని, ఈసారి తనను ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.
తన పోరాటం యజమానులు సంబంధిత అధికారులతోనేనని కొండబాబు చెప్పారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ వంగూరి,బూర్తి సత్య నారాయణ, మారు జగదీష్, పెదపూడి లోవరాజు, శివకోటి దావీదు, గారా సత్తిబాబు, పెదకోటి చిన్ని, గుడాల చిరంజీవి, రామ్ కుమార్, వసంత తదితరులు పాల్గొన్నారు.

## 29న జిత్ 70వసంతాల

# గాన వైభవ స్వర్ణోత్సవం

**10మంది కళాకారులకు సత్కారం - జిత్ మోహన్ మిత్రకు ఘన సన్మానం**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
నటగాయకులు శ్రీపాద జిత్ మోహన్ మిత్ర తొలిపాట పాడి 70వసంతాలు పూర్తయిన సందర్భంగా జిత్ గాన స్వర సప్తతి పేరిట 70వసంతాల గాన వైభవ స్వర్ణోత్సం ఈనెల 29వ తేదీన నిర్వహించాలని జిత్ మోహన్ మిత్ర బృందం నిర్ణయించింది. ఆరోజు రెండు కార్యక్రమాలుగా ఈ వేడుకను జంక్షన్ ఆనం రోటరీ హాలులో నిర్వహిస్తున్నారు. ఉదయం 10మంది కళాకారులకు సన్మానం చేస్తారు. ముదపాక నాగేశ్వరావు, కెవి నరసింహారావు,వడ్డాది సింహాచలం,జె ఎస్ సన్నిబాబు, జాన్ ఎలీషా,జనాబ్ ఎండి పర్వేజ్ అహ్మద్,జికె వెంకటేష్,ఒంపోలు గోపాలకృష్ణ, బద్రి బాబూరావు, బూసి శ్రీనివాస్ లకు సన్మానం చేస్తారు. సినీ నిర్మాత,నట గాయకులు డా కెవి చౌదరి ముఖ్య అతిధిగా,నట గాయకులు రవీంద్రనాథ్ గిరి విశిష్ట అతిధిగా పాల్గొంటారు. ఈసందర్భంగా సంగీత విభావరి జరుగుతుంది. సాయంత్రం నిర్వహించే జిత్ 70వసంతాల గాన వైభవ స్వర్ణోత్సవం సభకు రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిధిగా, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి గౌరవ అతిథులుగా పాల్గొంటారు. ఈసందర్భంగా జిత్ మోహన్ మిత్రాను ఘనంగా సత్కరిస్తారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని జిత్ మోహన్ మిత్ర బృందం విజ్ఞప్తి చేసింది.

## రైతుల ఫిర్యాదుపై

# సత్వరం పరిష్కరించేందుకు చర్యలు

**రైతుల సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు**
**రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మార్వో సూర్య కుమార్**



**రాజమహేంద్రవరం రూరల్ రాజవోలు, విశ్వం వాయిస్ న్యూస్:**
గత ప్రభుత్వంలో రైతులకు జరిగిన అన్యాయం పొరపాట్లు సరిదిద్దేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మార్వో సూర్యకుమార్ పేర్కొన్నారు. శనివారం రాజవోలు పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అన్ని మండలాలలో గత నెల 12వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన రెవెన్యూ తప్పిదాలు సరిదిద్ది రైతుల ఫిర్యాదు మేరకు సత్వరం పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, బొమ్మూరు సి.ఐ టి గణేష్, మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు,నిమ్మలపూడి రామకృష్ణ, స్థానిక నాయకులు నక్క రాజబాబు, సర్వేయర్ భువనేశ్వర్, ఆర్.ఐ కె ప్రసాద్ , పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో ఆంధ్ర బానిసలు



**- ఆంధ్రప్రదేశ్ లో బానిసలును హీరోలుగా కీర్తిస్తున్న కొంతమంది..**
**- దిల్ రాజ్ పెద్ద నాటకాన్నే తలపిస్తున్నారు .**
**- మరో ప్రాంతీయ ఉన్మాద ఉద్యమం పొంచి వుందా !**
**- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ .. మేడా శ్రీనివాస్ ఆందోళన**

**రాజమహేంద్రవరంవిశ్వం వాయిస్ న్యూస్:**
కేసీఆర్ - అర్జివి లతో హైదరాబాది ఆంధ్రులకు ప్రమాదం పొంచి వుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చిరించారు. తెలంగాణా సర్కార్ అసమర్ధతను కప్పిపుచ్చుకోవటానికే అల్లు అర్జున్ ను అతిగా టార్గెట్ చేస్తున్నారని , భయంతో దిక్కుతోచని విధంగా హైదరాబాది ఆంధ్రులు బ్రతకాల్సిన పరిస్థితుల్లో బిక్కు బిక్కు మంటు జీవిస్తున్నారని , చిరంజీవి సైతం భయం తోనే మౌనం వహిస్తున్నారా ! లేక అందరు అనుకుంటున్నట్టు అల్లు పై అక్కసుతోనే పరోక్షంగా తెలంగాణా -ఆంధ్రప్రదేశ్ సర్కార్ లకు వారి రాజకీయ వ్యూహాలకు సహకరిస్తు తలవంచారా !అని , తెలంగాణా సంపన్నులుగా విర్రవీగుతున్న వారంతా అక్కడ రేవంత్ రెడ్డి సర్కార్ కు బానిసలు మారారని, అక్కడ కొంతమంది నడిపే గుడుంబా మత్తు రాజకీయాలకు ఆంధ్రుల శ్రమను రెండు ప్రధాన సినిమా కుటుంబాలు తాకట్టు పెడుతున్నాయని ,ఆ రెండు కుటుంబాలు కోసం యావత్ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని బానిసలుగా మారుస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు . ఆంధ్రప్రదేశ్ కు విభజన జరిగి 10 ఏళ్లు దాట వచ్చినా ఇంకను గో బ్యాక్ ఆంద్రొడా అనే నినాదం వెంటాడుతుందంటే ఆంధ్రులను చూసి భయపడుతున్నది ఎవరు ! కొన్ని ప్రాంతీయ ఉన్మాద శక్తులకు ఆంధ్ర సంపన్నులు ,సినిమా పరిశ్రమలో కొంతమంది తెర వెనుక నుండి పెట్టుబడి దారులుగా ఉంటు కిరాయి ఉద్యమాలను ప్రోత్సహిస్తున్నారని,తెలంగాణా లో అవసరార్ధం ప్రాంతీయ ఉన్మాద ఉద్యమాలు, ఆంధ్రప్రదేశ్ లో కులం ఉన్మాద ఉద్యమాలు రెండు రాష్ట్రాల భవిష్యత్ ను క్రుంగదీసేస్తున్నాయని , ఈ రెండు బానిస కుటుంబాలను ఆంధ్రప్రదేశ్ హీరోలుగా కీర్తించటం ఆంధ్రుల దురదృష్టం కాదా ! భవిష్యత్ తరాలకు ప్రమాదం కాదా అని ,రీల్ హీరోలతో స్వచ్ఛమైన ఆంధ్రుల వీరచిత గాదలు, త్యాగాలు, పోరాటాలు మరుగున పడుతున్నాయని , ఎందరో యోధులను కన్న ఆంధ్ర నేలతల్లి విలువ తెలియని కొంతమంది దాష్టికాల వల్ల ఆంధ్రప్రదేశ్ యువత పెడద్రోవ పడుతుందని ఆయన ఆవేదన చెందారు . హైదరాబాద్ కేంద్రంగా కేసీఆర్ రాజకీయ ప్రాంతీయ ఉన్మాద ఉద్యమాలకు కుట్రలు రచిస్తున్నారని,కేసీఆర్ కు కలిసోచ్చిన గత రాజకీయ ఉన్మాద ఉద్యమలనే నమ్ముకుంటు కిరాయి మూకలను , అసాంఘిక శక్తులను సమీకరిస్తు రాజకీయ ఆధిపత్యం కోసం ఆరాట పడుతున్నారని , రేవంత్ రెడ్డి సర్కార్ కు శాంతి భద్రతల సమస్యలు సృష్టించి రాష్ట్రపతి పాలన వైపు మళ్ళించటమే కేసీఆర్ రాజకీయ కుట్ర అని , కేసీఆర్ కుట్ర రాజకీయాలకు అమాయక బానిస ఆంధ్రులను ముడి సరుకు వలే మార్చుకుం టున్నారని, రాజకీయ అవసరాలు ఏర్పడినప్పుడల్లా గో బ్యాక్ ఆంద్రోడా అనిపించటం హైదరాబాద్ లో గల కేసీఆర్ వంటి వారికి అలవాటుగా మారిందని ఆయన గుర్తు చేసారు. తెలుగు సినీ పరిశ్రమ ముసుగులో మానసిక రోగి వలే ప్రవరించే రాంగోపాల్ వర్మ లాంటి ఉన్మాదులే కేసీఆర్ కుట్రలకు బానిసలని, అర్జివి వంటి మాతృ ద్రోహులను, ఉన్మాదుల నుండి మనల్ని మనం కాపాడుకునే దిశగా బలమైన రాజకీయ కర్యాచరణకు సిద్ధంగా ఉండాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు.



సినీ వాయిస్ CINEMA

# ప్రియంవద కాంత్‌కు ప్రత్యేక గుర్తింపు

ప్రియంవద కాంత్ తన సహజ సౌందర్యం మరియు ఆకర్షణకు ప్రసిద్ధి చెందిన ప్రతిభావంతులైన నటి. ఎలాంటి ఫిల్టర్లు లేదా సవరణలు అవసరం లేకుండా ఆమె తరచుగా తన పాత్రల్లో మెరుస్తూ ఉంటుంది. ప్రియంవద కాంత్ టెలివిజన్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఆమె తెనాలి రామ, యే రిష్తా క్యా కెహ్లాతా హై, మరియు స్విమ్ టీమ్ వంటి అనేక వినోదాత్మక పాత్రలను పోషించింది. తెనాలి రామ చిత్రంలో ఆమె తన అద్భుతమైన నటనకు ప్రజాదరణ పొందింది. ఈ షో హిందీలో హిస్టారికల్ కామెడీ డ్రామా. ఇది ప్రముఖ తెలుగు కవి తెనాలి రామకృష్ణ జీవితం ఆధారంగా రూపొందించబడింది. అతను 1509 నుండి 1529 వరకు పాలించిన విజయనగర చక్రవర్తి కృష్ణ దేవరాయల ఆస్థానంలో పనిచేశాడు. తెనాలి రామకృష్ణ తన తెలివి మరియు వివేకానికి ప్రసిద్ధి చెందాడు. తన పాత్ర ద్వారా, ప్రియంవద ఈ పురాణ పాత్రకు సరదాగా మరియు ఆకర్షణీయంగా జీవం పోసింది. తన నటనా నైపుణ్యంతో పాటు, ప్రియంవద సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటుంది. ఆమె తన జీవితంలోని సంగ్రహావలోకనాలను పంచుకుంటుంది మరియు ఆమె అనుచరులతో ప్రయాణిస్తుంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా ఆకర్షణీయమైన చిత్రాలు ఉన్నాయి. ఇటీవల, ఆమె జోర్డాన్ పర్యటన నుండి ఒక చిత్రాన్ని పోస్ట్ చేసింది. చిత్రంలో, ఆమె ఒక కొలనులో కూర్చుని ఉంది. సూర్యకాంతి నీరు ప్రకాశవంతంగా మరియు అందంగా కనిపించేలా చేస్తుంది. ఆమె సాధారణ నలుపు దుస్తులు ధరించింది. క్యాప్షన్ "ఓదార్పు ఉదయం" అని ఉంది.

# 2024లో హైయెస్ట్ గ్రాస్ మూవీస్




ఈ ఏడాది ఇండియన్ బాక్సాఫీస్ నుంచి వచ్చిన సినిమాలలో అత్యధిక కలెక్షన్స్ అందుకున్న మూవీస్ గా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2' నిలిచింది. ఈ సినిమా ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ 1705 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకుంది. మూడు వారాలు సక్సెస్ ఫుల్‌గా కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నాలుగో వారంలోకి అడుగు పెట్టింది. ఇదే జోరు మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని అనుకుంటున్నారు. ఇక 2024 బాక్సాఫీస్ విన్నర్ గా నిలిచిన 'పుష్ప 2' మూవీ ఖాతాలో చాలా రికార్డులు వచ్చి చేరాయి. ఇండియాలో అత్యధిక కలెక్షన్స్ అందుకున్న ఆల్ టైం సినిమాల జాబితాలో మూడో స్థానంలోకి ఈ మూవీ వచ్చింది. అలాగే హిందీలో అత్యధిక కలెక్షన్స్ అందుకున్న చిత్రంగా మరో రికార్డ్ ని కూడా ఈ సినిమా అందుకుంది. బాలీవుడ్ లో ఆల్ టైం హిట్ సినిమాల జాబితాలో పుష్ప 2 స్థానం సంపాదించుకుంది. ఇదిలా ఉంటే ఈ మూవీ వరల్డ్ వైడ్ గా డీసెంట్ కలెక్షన్స్ తో ప్రస్తుతం నడుస్తోంది. ఇక ఈ సినిమా తర్వాత ఈ ఏడాది అత్యధిక కలెక్షన్స్ అందుకున్న చిత్రంగా 'కల్కి 2898ఏడీ' మూవీ ఉంది. 1200 కోట్ల గ్రాస్‌ని ఈ చిత్రం కలెక్ట్ చేసింది. ఇండియాలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన చిత్రంగా కూడా కల్కి మూవీ అరుదైన ఫీట్ అందుకుంది. నెక్స్ట్ ఈ మూవీకి కొనసాగింపుగా రాబోతున్న 'కల్కి పార్ట్ 2' బడ్జెట్ కూడా 600 కోట్లపైనే ఉండబోతోందని తెలుస్తోంది. ఇక ఈ ఏడాది అత్యధిక కలెక్షన్స్ సాధించిన మూడో చిత్రంగా 'స్త్రీ 2' నిలిచింది. అలాగే ఈ ఏడాది అత్యధిక ప్రాఫిట్ అందుకున్న సినిమాగా ఈ చిత్రం మరో రికార్డ్‌ని అందుకుంది. కేవలం 50 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా లాంగ్ రన్ లో ఏకంగా 874.58 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసింది. ఇక ఓవరాల్‌గా ఈ ఏడాది అత్యధిక కలెక్షన్స్ అందుకున్న సినిమాల జాబితా చూసుకుంటే ఇలా ఉంది. పుష్ప 2: ది రూల్ – రూ.1,705 కోట్లు కల్కి 2898 ఏడీ – రూ.1,200 కోట్లు స్త్రీ 2: – రూ.874.58 కోట్లు గోట్ – ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ – రూ.456 కోట్లు దేవర: పార్ట్ 1 – రూ.521 కోట్లు భూల్ భులయ్యా 3 – రూ.417.51 కోట్లు సింగం అగైన్ – రూ.389.64 కోట్లు ఫైటర్ – రూ.344.46 కోట్లు అమరన్ – రూ.335 కోట్లు హనుమాన్ – రూ.350 కోట్లు.

# పొంగల్ ఫైట్.. వెంకీమామ చాలా స్ట్రాంగ్‌గా..!



సంక్రాంతి ఫైట్‌కి సినిమాలు సిద్ధమవుతున్నాయి. ముందుగా పొంగల్‌కి తన ఆట చూపించేందుకు రాంచరణ్ గేమ్ ఛేంజర్ వస్తున్నాడు. మరోపక్క బాలకృష్ణ డాకు మహారాజ్ కూడా సంక్రాంతి రేసుకి రెడీ అయ్యాడు. గేమ్ ఛేంజర్ శంకర్ డైరెక్షన్‌లో ఆయన మార్క్ కమర్షియల్ సినిమాగా వస్తుంది. చరణ్ ఉన్నాడు కాబట్టి పాన్ ఇండియా లెవెల్‌లో ఈ సినిమాకు భారీ హైప్ ఏర్పడింది. కథ నచ్చి స్క్రీన్ ప్లే వర్క్ అవుట్ అయ్యింది అంటే పొంగల్‌కి మెగా ధమాకా భారీగానే ఉండబోతుంది. సంక్రాంతికి సైలెంట్‌గా తన ఎంటర్టైనర్ సినిమాతో వస్తున్నాడు విక్టరీ వెంకటేష్. అనీల్ రావిపుడి డైరెక్షన్‌లో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా పొంగల్ కి పర్ఫెక్ట్ ఎంటర్టైనర్‌గా వస్తుంది. ఐతే రేసులో రాం చరణ్ గేమ్ ఛేంజర్, బాలకృష్ణ డాకు మహారాజ్ ఉండగా వెంకటేష్ సినిమా ఏదో వస్తుంది వెళ్తుంది అనుకుంటే పొరబడినట్టే.

క్రీడా వాయిస్

# సచిన్ కొడుకుపై వేటు !



టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్‌కు బిగ్ షాక్ తగిలింది. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో గోవాకు ప్రాతినిథ్యం వహిస్తున్న అర్జున్ టెండూల్కర్.. అసాధారణ ప్రదర్శనతో ఈ టోర్నీ ప్రారంభించాడు. కానీ మూడు మ్యాచ్‌ల వ్యవధిలోనే గోవా తుది జట్టు నుంచి వేటుకు గురయ్యా డు. దేశవాళీ టీ20 టోర్నీ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ లోనూ మధ్యలోనే అర్జున్ టెండూల్కర్ వేటుకు గురయ్యాడు. కానీ విజయ్ హజారే ట్రోఫీలో ఒడిశాతో జరిగిన తొలి మ్యాచ్‌తో గోవా జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన అర్జున్ టెండూల్కర్(3/61) మూడు వికెట్లతో సత్తా చాటాడు. హరియాణాతో జరిగిన రెండో మ్యాచ్‌లో ఒక్క వికెట్ కూడా తీయని అర్జున్ టెండూల్కర్ బ్యాటింగ్‌లో 14 పరుగులే చేశాడు. ఈ మ్యాచ్‌లో గోవా ఓటమిపాలైంది. మణిపూర్ తో జరిగిన మూడో మ్యాచ్‌లో అర్జున్ 26 పరుగులు చేయడంతో పాటు ఓ వికెట్ తీసాడు. ఈ మ్యాచ్‌లో గోవా 171 పరుగుల భారీ తేడాతో గెలిచింది.అయితే ఉత్తరాఖండ్‌తో జరగాల్సిన మూడో మ్యాచ్‌లో గోవా తుది జట్టు నుంచి అర్జున్ టెండూల్కర్ వేటుకు గురయ్యాడు. పాయింట్స్ టేబుల్‌లో గ్రూప్–ఏలో ఉన్న గోవా మూడు మ్యాచ్‌ల్లో 2 గెలిచి రెండో స్థానంలో కొనసాగుతోంది. రెండో రౌండ్‌కు అర్హత సాధించేందుకు గోవా రేసులో ఉంది. ఒకవేళ గోవా ముందంజ వేస్తే అర్జున్ రీఎంట్రీ ఇస్తాడో లేదో చూడాలి. ఈ సీజన్ రంజీ ట్రోఫీలో అర్జున్ టెండూల్కర్ ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. నాగాలాండ్‌తో జరిగిన ప్లేట్ గ్రూప్‌లో ఐదు వికెట్లతో సత్తా చాటాడు. ప్లేట్ గ్రూప్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన అర్జున్ 16 వికెట్లు పడగొట్టాడు.

# అతనికి నేను డై హార్డ్ ఫ్యాన్..



టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి తాను డై హార్డ్ ఫ్యాన్ అని యువ పేస్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి తెలిపాడు. తనకు టీమిండియాలో చోటు దక్కేవరకు విరాట్ కోహ్లీ రిటైర్ అవ్వద్దని బలంగా కోరుకున్నానని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి సెంచరీతో చెలరేగిన విషయం తెలిసిందే. 8వ స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన నితీష్.. అసాధారణ ప్రదర్శనతో టీమిండియాను ఆదుకున్నాడు. నితీష్ కుమార్ రెడ్డికి ఇదే తొలి అంతర్జాతీయ సెంచరీ కావడంతో అతనిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో బీసీసీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నితీష్ కుమార్ రెడ్డి తన క్రికెట్ ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'విరాట్ కోహ్లీకి నేను డై హార్డ్ ఫ్యాన్. ఆయన ఆట చూస్తూనే పెరిగాను. సెంచరీలు చేసిన తర్వాత కోహ్లీ చేసే సంబరాలు నాకు చాలా ఇష్టం. ఓ క్రికెట్ అవార్డ్స్ కార్యక్రమంలో విరాట్ కోహ్లీని నేను దగ్గరగా చూశాను. ఆయనకు దూరంగా ఉండి ఫొటో తీసుకున్నాను. ఆ సమయంలో కోహ్లీ చాలా ఫేమస్. సెల్ఫీ దిగే అవకాశం కూడా నాకు దక్కలేదు. కోహ్లీ అంటే నాకు చాలా ఇష్టం. టీవీల్లో ఆయన ఆటను చూసిన ప్రతీసారి నా వయసును లెక్కించుకునేవాడిని. నేను టీమిండియాలోకి వచ్చే సరికి కోహ్లీ రిటైర్ అవ్వద్దని ఆ దేవుడిని కోరుకునేవాడిని. కానీ నా అభిమాన క్రికెటర్ చేతుల మీదుగా అరంగేట్ర టెస్ట్ క్యాప్ అందుకున్నాను. అదృష్టవశాత్తు తొలి మ్యాచ్‌లోనే కోహ్లీతో కలిసి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. అంతేకాకుండా నాన్ స్ట్రైకర్‌గా కోహ్లీ సెంచరీ చూశాను. నేను కూడా తొలి హాఫ్ సెంచరీ చేసేందుకు ప్రయత్నించాను. ఆ మ్యాచ్ నాకు గొప్ప అనుభూతి.మా నాన్న వల్లే.. నా కెరీర్ కోసం మా నాన్న ఎన్నో కష్టాలు పడ్డారు. తన ఉద్యోగాన్ని వదిలేసారు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ ఏ రోజు నాకు ఇబ్బంది కలగించలేదు. ఆటను ఆస్వాదించాలని చెప్పేవారు. ఆయన లేనిది నేను లేను. ఓ మిడిల్ క్లాస్ తండ్రి కొడుకుగా ఆయనను సంతోషపరిచినందుకు గర్వపడుతున్నాను. మా నాన్న ముఖంలోని సంతోషం విభిన్నమైన అనుభూతిని, గర్వాన్ని ఇచ్చింది. టీమిండియాలోకి వచ్చిన కొత్తలో విరాట్ కోహ్లీతో ఎలా మాట్లాడాలో తెలియక ఇబ్బంది పడ్డాను. ఆయన ఆటను ఆరాధిస్తూ పెరిగిన నాకు ఎలా పలకరించాలో అర్థం కాలేదు. ఏ సమస్య వచ్చినా కేఎల్ రాహుల్‌తో మాట్లాడి పరిష్కరించుకుంటున్నా. క్రీజులోకి వెళ్లి కాస్త సమయం గడిపి ఆడమని సలహా ఇచ్చాడు. నేను ఎక్కువగా షాడో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తాను. అది కూడా నా బ్యాటింగ్‌కు బాగా ఉపయోగపడింది.'నితీష్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చాడు.

# ఫైనల్లో హరియాణా వర్సెస్ పట్నా పైరేట్స్..

ప్రో కబడ్డీ ప్రీమియర్ లీగ్(పీకేఎల్) సీజన్–11 తుది దశకు చేరింది. ఆదివారం జరిగే టైటిల్ ఫైట్‌లో హరియాణా స్టీలర్స్, పట్నా పైరేట్స్ పోటీపడను న్నాయి. తొలి సెమీఫైనల్లో హరియాణా 28–25 తేడాతో యూపీ యోధాస్‌ను ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆరంభం నుంచి ఇరు జట్ల హోరా హోరీగా తలపడ్డాయి. ఒక్కో పాయింట్‌తో ముందుకు సాగాయి. అయితే విరామ సమయానికి హర్యానా స్టీలర్స్ 12–11తో ఆధిక్యంలో నిలిచింది. సెకండాఫ్‌లో మరింత దూకుడుగా ఆడిన హర్యానా స్టీలర్స్ యూపీ యోధాస్ తప్పిదాలను క్యాష్ చేసుకుంది. ఒకసారి ఆలౌట్ చేసి ఆధిక్యంలో నిలవడంతో పాటు విజయ లాంఛనాన్ని పూర్తి చేసింది. హరియాణా తరపున శివమ్ పటారే(7), వినయ్(5), రాహుల్(5) రాణించారు. యూపీ యోధాస్ తరపున గగన్ గౌడ(10), భావాని రాజ్‌పుత్(5), హితేశ్(5) రాణించినా ఫలితం లేకపోయింది. ఉత్కంఠ పోరులో పట్నా విజయం.. రెండో సెమీఫైనల్లో పట్నా 32–28 తేడాతో దబాంగ్ ఢిల్లీని ఓడించింది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన పట్నా పైరేట్స్ దబాంగ్ ఢిల్లీని ఆలౌట్ చేసి ఫస్టాఫ్ ముగిసే సరికి 17–10తో ఆధిక్యంలో నిలిచింది. పట్నాను ఆలౌట్ చేసి స్కోర్లను సమం చేసింది. కానీ చివర్లో పట్నా కీలక పాయింట్స్ సాధించి విజయాన్ని సొంతం చేసుకుంది. పట్నా తరఫున దేవాంక్(8), అయాన్(8), శుభమ్(5) రాణించారు. దబాంగ్ ఢిల్లీ తరఫున అషు మాలిక్(9), మోహిత్(7) రాణించినా ఫలితం లేకపోయింది. పుణె, బాలేవాడిలోని శ్రీ శివ్ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం జరిగే ఫైనల్లో పట్నా, హరియాణా అమీ తుమీ తేల్చుకోనున్నాయి. రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుండగా.. అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌తో పాటు డిజిటల్ స్ట్రీమింగ్ యాప్ కమ్ వెబ్‌సైట్ డీస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. హాట్ స్టార్‌లో కబడ్డీ మ్యాచ్‌లను ఫ్రీగా వీక్షించవచ్చు.

# ముత్యాలరెడ్డి.. ధైర్యానికి సలామ్ !



టీమిండియా పేస్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు. అరంగేట్ర ఆస్ట్రేలియా పర్యటనలోనే అసాధారణ బ్యాటింగ్‌తో ఈ తెలుగోడు సెంచరీ సాధించాడు. 8వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి సంచలన ఆటతీరుతో టీమిండియాను ఆదుకున్నాడు. నాటకీయ పరిణామాల మధ్య.. తన తండ్రి చూస్తుండగా.. సినిమాటిక్ తరహాలో తొలి అంతర్జాతీయ శతకాన్ని అందుకున్నాడు. కొడుకు శతకంతో నితీష్ కుమార్ తండ్రి ముత్యాల రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఒక్కసారిగా తన కష్టాలను గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ సీన్.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి హైలైట్‌గా నిలిచింది. అయితే అందరి క్రికెటర్లలానే నితీష్ కుమార్ రెడ్డి సక్సెస్ వెనుక పుట్టెడు దు:ఖం ఉంది. ముఖ్యంగా అతని తండ్రి గొప్ప త్యాగం ఉంది.ప్రభుత్వ ఉద్యోగం వదిలేసి.. కొడుకు కెరీర్ కోసం ముత్యాల రెడ్డి ఏకంగా ప్రభుత్వ ఉద్యోగమే వదిలేసాడు. నితీశ్ కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జన్మించాడు. అతనిది సాధారణ దిగువ మధ్య తరగతి కుటుంబం. అతని తండ్రి ముత్యాల రెడ్డి హిందూస్తాన్ జింక్‌లో ఉద్యోగం చేసేవాడు. నితీష్ రెడ్డి ఐదేళ్ల వయసులోనే క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. హిందూస్తాన్ జింక్ కంపెనీ గ్రౌండ్‌లో క్రికెట్ మ్యాచ్‌లు చూస్తూ పెరిగిన అతను ప్లాస్టిక్ బాల్‌తో తన ఆటను ప్రారంభించాడు. ఆ తర్వాత తండ్రి ప్రోత్సాహంతో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్నాడు. అయితే ముత్యాల రెడ్డిని ఉదయ్‌పూర్ ట్రాన్స్‌ఫర్ చేయడంతో అతను కొడుకు కెరీర్ కోసం ఉద్యోగానికి రాజీనామ చేశాడు. 25 ఏళ్ల సర్వీస్ ఉన్న ప్రభుత్వ ఉద్యోగాన్ని కొడుకుపై నమ్మకంతో ముత్యాల రెడ్డి వదిలేసాడు. ఈ నిర్ణయంతో బంధువులు అంతా తన తండ్రిని మందలించారని, కానీ ఆయన వాటిని పట్టించుకోలేదని ఓ ఇంటర్వ్యూలో నితీష్ కుమార్ రెడ్డి తెలిపాడు. ఇక్కడి రాజకీయాలకు భయపడే తన తండ్రి తనను వదిలి పెట్టి వెళ్లలేదని చెప్పాడు. మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ సాయంతో కడపలోని ఏసీఏ అకాడమీలో చేరి మరింత రాటుదేలాడు.ఏజ్ గ్రూప్ క్రికెట్‌లో ఓపెనింగ్ చేసిన నితీష్ కుమార్ రెడ్డి మీడియం పేసర్‌గా సత్తా చాటాడు. ఇండియా అండర్ 19 బీ టీమ్‌కు ప్రాతినిథ్యం వహించాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com